


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH


**Voice of the leader**

రూ.100 వెండి నాణెంపై తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ ఎన్టీఆర్ బొమ్మను ముద్రించేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవటం సంతోషకర విషయం. తెలుగువారందరికి ఇది గర్వకారణం.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్‌కు టిడిపి మద్దతు

మార్చిలో శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలలో ఎపిటిఎఫ (257) అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ మద్ధతు ప్రకటించింది. ఈమేరకు టిడిపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు గురువారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల పరిధిలో వున్న పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి టిడిపి మద్ధతు తెలిపింది. అదేవిధంగా ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల పరిధిలో వున్న తూర్పు రాయలసీమ నుంచి పోటీ చేస్తున్న ఎల్ సి రమణారెడ్డి కి మద్ధతు తెలుపుతున్నట్టు అచ్చెన్నాయుడు ప్రకటించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల

# టిడిపి కుటుంబ సాధికార సారధులు

- చంద్రబాబు వెల్లడి

**30 కుటుంబాలకు ఒకరువంతున నియామకం**

**నియోజకవర్గానికి ఒక ప్రత్యేక విభాగం**

**ప్రతి కుటుంబానికి న్యాయం చేయటమే లక్ష్యం**

**జగ్గంపేటలో పార్టీ శ్రేణులనుద్దేశించి చంద్రబాబు ప్రసంగం**

రాష్ట్రంలో ఎన్నికలు ఏ క్షణంలో జరిగినా ఎదుర్కొనే దిశగా పార్టీ శ్రేణులను తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు సమాయత్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అరాచకాలను ప్రతి ఒక్క ఇంటికి చేరవేసే విధంగా ప్రణాళిక రూపొందించారు. దానిలో భాగంగానే ప్రతి 30 కుటుంబాలకు ఒక కుటుంబ సాధికార సారధిని నియమించనున్నారు. ఇప్పటివరకు పార్టీలో వున్న సెక్షన్ ఇంచార్జ్ లను ఇకమీదట కుటుంబసాధికార సారధులుగా వ్యవహరిస్తారని చంద్రబాబు ప్రకటించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో గురువారం జరిగిన పార్టీ కార్యకర్తల



సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. వారినుద్ధేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ టిడిపి కార్యకర్తలకు క్రమశిక్షణ, సమర్ధత వున్నాయని చెప్పారు. దేశంలోనే కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం

# నిరుద్యోగం, పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు

- నారా లోకేష్ వెల్లడి

రాష్ట్రంలో నిరుద్యోగం, పేదరిక సమస్యలను నిర్మూలించే దిశగా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చి ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం సత్యవేడు నియోజకవర్గం కె వీ బి పురంలో ప్రజలనుద్ధేశించి లోకేష్ మాట్లాడారు.



లోకేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే బంగారు ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకొని, విద్యావంతులు అందరికీ స్థానికంగానే ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తామన్నారు. అడుగడుగునా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల తరఫున తాను పోరాడుతున్నానని చెప్పారు. తాను ప్రసంగించకుండా ప్రచార వాహనం, మైకు చివరకు నిల్చునేందుకు స్టూలు కూడా లేకుండా పోలీసులు లాక్కెళ్లారన్నారు. తాడేపల్లి సైకో ఆదేశాలతో పోలీసులు తనను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఆదేశాలు ఇస్తున్న వారెవరూ భవిష్యత్ లో కాపాడలేరన్న విషయాన్ని పోలీసులు గమనించాలని కోరారు.

యువగళం 21 రోజుల పాదయాత్రకే ఇంతగా భయపడుతున్నారు, రానున్న 379 రోజుల దండయాత్ర ముందున్నది అని హెచ్చరించారు. పోలీసులు ఎన్నికేసులు పెట్టినా భయం అనేది తన బయోడేటా లో లేదని చెప్పారు. ఒక్కరోజు విశ్రాంతి కూడా లేకుండా తాను పాదయాత్ర చేస్తున్నానన్నారు. లోకేష్ గొంతు ప్రజలకు వినపడకూడదు అనుకోవటం, జగన్ పిరికితనానికి నిదర్శనమని చెప్పారు. యువతలో చైతన్యం వచ్చి, సమిష్టిగా పోరాడితేనే సైకో పాలనను అంతా చేయగలమన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో ఎగిరేది పసుపు జండానే అని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

**నిరుద్యోగప్రదేశ్**

జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగప్రదేశ్ గా మారిపోయిందని లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సత్యవేడు నియోజకవర్గం యువతతో గురువారం లోకేష్




# అబ్దుల్ కలాం తత్వం నేను నమ్మే సిద్ధాంతం

- నారా లోకేష్ వెల్లడి

**డిక్సన్ కంపెనీ వాహనం చూసి ఆనందభాష్పాలు**

**అక్కచెల్లెమ్మలు ఉద్యోగానికి వెళ్ళటం గర్వంగా వుంది**

**ఇలాంటి ఒక్క కంపెనీ అయినా తెచ్చావా జగన్ అంటూ ప్రశ్న**

**"చిలకను పెంచాను ఎగిరిపోయింది. ఉడుతను పెంచాను పారిపోయింది. మొక్కను పెంచాను. ప్రస్తుతం ఆ రెండూ వచ్చి చేరాయి."** అని మిస్సైల్ మ్యాన్ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పిన నిత్యసత్యం, నేను నమ్మే సిద్ధాంతం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు.



యువగళం పాదయాత్ర సందర్భంగా సత్యవేడు

ప్రత్యేకం

చైతన్యరథం

# టిడిపి కుటుంబ సాధికార సారధులు



(మొదటిపేజి తరువాయి)

ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. పార్టీ కార్యాలయానికి కార్యకర్తలు వస్తే సొంత ఇంటి మనుషుల్లాగా చూసి వారికి భోజనం పెట్టి పంపించే సంప్రదాయం పాటిస్తున్నామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళిక అమలుజరుపుతున్నట్టు చెప్పారు. గతంలో అధికారంలో వున్న సమయంలో పనిచేసిన వారికి అనుకున్న స్థాయిలో న్యాయం చేయలేకపోయామన్నారు. ఈ దఫా ఆ పరిస్తితి పునరావృతం కాకుండా పక్కా వ్యవస్థలను రూపొందించినట్టు వివరించారు. ప్రతి నియోజక్వర్గంలోనూ కుటుంబసాధికార సారధి విభాగం వుంటుంది. ప్రతి కుటుంబానికి న్యాయం చేసే చేసేందుకు ఆ విభాగం పనిచేస్తుంది అని చంద్రబాబు వెల్లడించారు. పిచ్చోడి చేతిలో రాయిలా జగన్ కు అధికారం వచ్చిందని విమర్శించారు. ప్రపంచానికి ఆక్వా ఉత్పత్తులను సరఫరా చేసిన ఈ ప్రాంత రైతాంగం ఇప్పుడు కష్టాల్లో వుందన్నారు. 1996 లో తుఫాను వచ్చినప్పుడు తాను రాజమండ్రి లోనే కూర్చుని సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం. నిర్వాసితుల విషయంలో ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ఎంతో బాధగా వుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరికి వరద వస్తే పోలవరం ముంపుప్రాంత వాసులకు కనీసం భోజనం కూడా పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం అని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే ముఖ్యమంత్రికి విశ్వసనీయత వుండాలన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రిని చూస్తే బ్లేడ్ బ్యాచ్. పేటీఎమ్ బ్యాచ్ వస్తారు. కోడికత్తిగాళ్ళు వస్తారు. కానీ పెట్టుబడులు రావు అని దుయ్యబట్టారు. టిడిపి అంటే అభివృద్ధి, సంక్షేమం గురుతుకువస్తుంది. కానీ జగన్ ను చూస్తే భూబకాసురులు,మాఫియా వాళ్ళు వస్తున్నారని ఎద్దేవా చేశారు. తూర్పుగోదావరి లో కొండలు



మాయమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఋషికొండను కొట్టేసి దానిపై కవరింగ్ కోసం గ్రీన్ మ్యాట్ వేశాడన్నారు. అటువంటి గొప్ప గొప్ప ఆలోచనలు చేస్తున్న జగన్ రెడ్డికి ఆస్కార్ ఇవ్వాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీలు పోయి వాక్ ఇన్ లిక్కర్ షాపులు వచ్చాయన్నారు. సమాజంలో అన్నీ వర్గాలు ఇదేం ఖర్మ అంటున్నాయని చంద్రబాబు చెప్పారు. టిడిపి హయాంలో 90 శాతం పూర్తి చేసిన టిడ్కో గృహాలను సైతం లబ్దిదారులకు ఇవ్వలేదన్నారు. ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

# నిరుద్యోగం, పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు



(మొదటిపేజి తరువాయి)

సమావేశం అయ్యారు. లోకేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జగన్ ప్యాలెస్ లో వుంటే యువత నడిరోడ్డుపై వున్నారన్నారు. టిడిపి అధికారంలో వున్న సమయంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించినట్టు తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఏమిటో చూపించామన్నారు. టిడిపి అయిదేళ్ళ పాలనలో 40వేల కంపెనీలు 6 లక్షల ఉద్యోగాలు కల్పించిందని ప్రభుత్వమే మండలిలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిందన్నారు. ప్రభుత్వ రంగంలో 32వేల పోస్టులు భర్తీ చేసినట్టు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్. పోలీసు ఉద్యోగాల భర్తీ, డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ, ప్రత్యేక హెూదాతో ఉద్యోగాల సాధన వంటి అయిదు అంశాలలో జగన్ యువతను మోసం చేశాడని ఆరోపించారు. గుడ్డు, కోడి సిద్ధాంతం చెప్పే చేతగాని వ్యక్తి పరిశ్రమల శాఖా మంత్రిగా వుండటం మన ఖర్మ అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు ఎందుకు రావటం లేదో సిఎం. పరిశ్రమల మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రతి ఏటా నోటిఫికేషన్**

టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఏటా నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయటం జరుగుతుందని లోకేష్ వెల్లడించారు. పరీక్ష నుంచి నియామకం వరకు ముందుగానే నిర్దిష్ట తేదీలు ప్రకటిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

రాయలసీమ యువతను జగన్ వంచించాడన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వివిధ కార్పొరేషన్ లను ప్రక్షాళన చేసి యువతకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధికి కల్పిస్తామని చెప్పారు. ఒక్క చిత్తూరు జిల్లాలోనే లక్షమందికి ఉద్యోగాలు కల్పించే అవకాశముందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థలకు



పాతపద్ధతిలోనే అనుమతులు, రెన్యూవల్ విధానాలు పునరుద్ధరిస్తామని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ లో మార్పులు చేసి ఉద్యోగాలు లభించే విధంగా విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని తెలిపారు. విద్యార్థులకు సంబంధించి జగన్ రద్దు చేసిన పథకాలు అన్నింటిని పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ప్రత్యేక హెూదా, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తదితర అంశాలపై టిడిపి పోరాటం నిరంతరం కొనసాగుతూనే వుంటుందని చెప్పారు. నిరుద్యోగ, పేదరికం లేని రాష్ట్రం కోసం కృషి చేయాలన్నదే తమ లక్ష్యమని లోకేష్ తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్‌కు టిడిపి మద్దతు

(మొదటిపేజి తరువాయి)

నియోజకవర్గం నుంచి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కంచర్ల శ్రీకాంత్. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు లను తెలుగుదేశం పార్టీ ఇప్పటికే అధికారిక అభ్యర్థులుగా ప్రకటించింది.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమయింది. ఈ నెల 23వ తేదీవరకు నామినేషన్ ల ప్రక్రియ కొనసాగుతుంది. 24వ తేదీన నామినేషన్ ల పరిశీలన. 27వ తేదీవరకు నామినేషన్ లు ఉపసంహరించుకునేందుకు గడువుంది. మార్చి 13 వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. మార్చి 16 వ తేదీన కౌంటింగ్ జరుగుతుంది.

# అబ్దుల్ కలాం తత్వం నేను నమ్మే సిద్ధాంతం



(మొదటిపేజి తరువాయి)

నియోజకవర్గంలో గురువారం డిక్సన్ సంస్థకు చెందిన బస్సు కనిపించింది. అది చూసి లోకేష్ సంతోషంతో ఉప్పొంగిపోయారు. ఆ బస్సుతో సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడ్తుతూ మిస్టర్ జగన్ రెడ్డీ నేను తెచ్చిన డిక్సన్ కంపెనీ ఇది. అందులో ఉద్యోగాలు చేస్తున్న అక్కా చెల్లెళ్ళు వీరు. నువ్వు ఒక్క కంపెనీ అయినా తెచ్చానని చెప్పుకోగలవా? ఒక్క ఉద్యోగమైనా ఇప్పించగలిగానని ప్రకటించగలవా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా లోకేశ్ తన మనోగతాన్ని పంచుకున్నారు. సత్యవేడు నియోజకవర్గంలో పాదయాత్ర సాగుతోంది. నాకు ఎదురుగా డిక్సన్ కంపెనీ బస్సు కనిపించింది. ఆ బస్సు నిండా అక్కా చెల్లెళ్ళు. వారి మోముల్లో నన్ను చూసిన ఆనందం. నా కళ్ల వెంబడి ఆనంద భాష్పాలు అప్రయత్నంగానే రాలాయి. నాలుగేళ్ల క్రితం నేను ఐటి, ఎలెక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా తీసుకొచ్చిన కంపెనీ ఈరోజు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి కల్పిస్తోంది. నేను ఇప్పుడు పదవిలో లేను. కానీ నా ప్రయత్నం వేలాదిమంది జీవితాలకు ఉపాధి మార్గం చూపింది. రాష్ట్రానికి ఆదాయం తెచ్చే ఒక వనరు అయింది. ఆంధ్ర అభివృద్ధిలో డిక్సన్ కూడా ఒక భాగమయింది. అని లోకేష్ ఉద్వేగభరితంగా తన ఆనందాన్ని పంచుకున్నారు.

నేను ఎపికీ తీసుకొచ్చిన డిక్సన్‌లో ఈ అక్కాచెల్లెళ్ళు ఉద్యోగానికి వెళ్ళటం చూసి నా గుండె గర్వంతో ఉప్పొంగింది. అప్పట్లో డిక్సన్ వంద కోట్ల పెట్టుబడి పెట్టారు. ఈ కంపెనీ వల్ల వెయ్యిమందికి ప్రత్యక్షంగా అయిదు వేల మందికి పరోక్షంగా ఉపాధి దొరికింది. నేను పదుల సంఖ్యలో కంపెనీలు తెచ్చి వేలాదిమందికి ఉపాధి కల్పించాను. అన్నీ కాకపోయినా ఒక్క కంపెనీ తెచ్చి యువతకు ఉపాధి కల్పించి చూపగలవా జగన్ రెడ్డీ అని లోకేష్ ప్రశ్నించారు.

# ప్రజల ఆస్తి నీ అబ్బ సొత్తా?

## -జగన్‌పై విరుచుకుపడ్డ చంద్రబాబు -

**ప్రజలంతా పౌరుషం చూపాలి**


**ఇళ్ళ స్థలాల పేరుతో రూ.6వేల కోట్ల అవినీతి**

**రూ.10 ఇచ్చి రూ.90 తీసుకోవటం సంక్షేమమా?**

**పెద్దాపురం రోడ్ షో లో చంద్రబాబు ప్రసంగం**



" ఇల్లు నాది. స్టిక్కర్ నీది. పట్టాదారు పుస్తకం నాది. బొమ్మ జగన్ ది. స్టిక్కర్ వేయనిస్తారా? ప్రజల ఆస్తుల మీద బొమ్మలు వెయ్యటానికి అది నీ అబ్బ సొత్తు కాదు " అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సిఎం జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ విషయంలో ప్రజలంతా పౌరుషం చూపాలని పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా గురువారం రాత్రి పెద్దాపురం జరిగిన భారీ రోడ్ షో లో చంద్రబాబు ప్రసంగించారు. కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం అలవాటు అయిన జగన్ ధనికులు, పేదలు అంటూ





కొత్తగా గొడవలు సృష్టించాలనుకుంటున్నాడు, జాగ్రత్తగా వుండాలని చంద్రబాబు హెచ్చరించారు. దేశంలో అందరికంటే ఎక్కువ డబ్బులు వున్నవ్యక్తి, పేదలకు, ధనికులకు మధ్య యుద్ధం అని ప్రచారం చేయటం విడ్డూరంగా వుందన్నారు. రూ.5వేలు, రూ.10వేలు తీసుకొని ఓటువేస్తారా? అని ప్రశ్నించారు. గెలుపుకోసం జగన్ రకరకాల విన్యాసాలు చేస్తాడని చెప్పారు. రానున్న ఎన్నికలు ప్రజలు, రాష్ట్ర భవిష్యత్ కు సంబంధించినవి, అందరూ జాగ్రత్తగా వుండాలి అని కోరారు. ప్రజలంతా ఇబ్బందులలో వుంటే అది చూసి ఆనందించటం సైకో లక్షణమని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ హయాంలో విభజన కష్టాల్లో సైతం విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, వైసీపీ ఈపాటికి ఏడుసార్లు పెంచిందని చెప్పారు. ప్రజలపై 48 రకాల పన్నులు వేశారన్నారు. అన్నివర్గాల ప్రజలు ఇదేం ఖర్మ ఈ ప్రభుత్వంతో అంటున్నారని చెప్పారు.

**స్కీమ్ పెడితే అది స్కామే**

రాష్ట్రంలో జగన్ కొత్తగా ఏదైనా స్కీమ్ పెట్టాదంటే అందులో తప్పకుండా స్కామ్ వుంటుందని చంద్రబాబు విమర్శించహారు. ఇసుక ఎందుకు బంగారం అయింది? గోదావరి జిల్లాలలోనూ ఇసుక ఎందుకు దొరకటం లేదు? అని ప్రశ్నించారు. మద్యం లో అన్నీ జె బ్రాండ్ అమ్మకాలే. ధరలు విపరీతంగా పెంచి నాసిరకం మద్యం అమ్ముతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని చంద్రబాబు విమర్శించారు. మద్యం దుకాణాలలో ఆన్ లైన్ చెల్లింపులు ఎందుకు స్వీకరించటం లేదనేది చిదంబర రహస్యం అన్నారు. వేంకటేశ్వర స్వామికి అందరూ నిలువుదోపిడీ ఇస్తుంటే, జగన్ మనల్ని నిలువుదోపిడీ చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా బరితెగించి కొండలను తొలిచేస్తున్నారన్నారు. అమరావతి పైనా ప్రభుత్వం రోజుకోమాట మాట్లాడుతుంది అని చెప్పారు. మూడు రాజధానుల విషయంలో హై కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. విభజన చట్టం ప్రకారమే రాజధాని ఏర్పాటయినట్లు కేంద్రం అఫిడవిట్ వేసిందని చెప్పారు. కేంద్రం చేయాల్సిన చట్టంలో తనకు అధికారం వుందని





పదవతరగతి ఫెయిల్ అయిన వ్యక్తి అనటం మన ఖర్మ అని వ్యాఖ్యానించారు. పదవతరగతి ఫెయిల్ అయిన జగన్ సిఎం కావచ్చు కానీ, ప్రభుత్వ పథకాలు తీసుకోవాలంటే పదవతరగతి పాస్ అవ్వాలని నిబంధన పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.

**ఇళ్ల స్థలాల పేరుతో అక్రమాలు**

పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో జగన్ అక్రమాలు చేశాడని చంద్రబాబు ఆరోపించారు. నాలుగేళ్లలో జగన్ కేవలం 823 ఇళ్ళు మాత్రమే నిర్మించారన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో రాష్ట్రంలో రూ.6వేల కోట్ల ఆక్రమాలు చేశారని చెప్పారు. తన జీవితంలో ఇంత పెద్ద దోపిడీ ఎప్పుడూ చూడలేదన్నారు. తెలుగుదేశం హయాంలో పెన్షన్ ను 200 నుంచి రూ. 2వేలకు పెంచామని చెప్పారు. 2019 లో టిడిపి గెలుపొంది వుంటే ఇప్పటికే రూ.3వేలు అయ్యేదన్నారు. కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యం రావటం లేదు, ఆదరణ లేదు, సబ్ ప్లాన్ లేదు, రైతులకు సబ్సిడీలు లేవు, ఇవన్నీ లేకుండా చేసి రూ.10 ఇచ్చి రూ.90 దోచుకుంటున్నాడని, అది సంక్షేమం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. సంక్షేమానికి శ్రీకారం చుట్టింది టిడిపియేనన్నారు. పేదలకు, ధనికులకు మధ్య అంతరం తగ్గించాలన్నదే టిడిపి లక్ష్యమని పేర్కొన్నారు.

**తోకలు కత్తిరిస్తా**

రాష్ట్రంలో ఇప్పటివరకు ఇసుక ద్వారా సెంట్రలైజ్డ్ అవినీతి జరిగిందన్నారు. ఇప్పటినుంచి మైనింగ్ ద్వారా కొత్త తరహా అవినీతికి శ్రీకారం చుట్టారని చంద్రబాబు చెప్పారు. మైనింగ్ శాఖలో సీనరైజ్ వసూలు చేసే బాధ్యత ప్రయివేటు వ్యక్తులకు అప్పగించనున్నారన్నారు. కాకినాడ ఎంఎల్ఏ ద్వారంపూడి కుటుంబం ఆధ్వర్యంలో బియ్యం మాఫియా నడుస్తోందని ఆరోపించారు. ప్రజల రక్తం తాగే జలగలు, ఈ వైసీపీ దొంగలు అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే వీళ్ళందరి తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు హెచ్చరించారు. గతంలో పోలీసులు సమర్ధంగా పనిచేశారన్నారు. కడపలో జగన్ కుటుంబ అరాచకాలను అణచివేసింది, రౌడీలను అణచివేసింది ఈ పోలీసులేనని కితాబు ఇచ్చారు. అయితే పోలీసుల మేడమీద కత్తిపెట్టి జగన్ వారితో తప్పుడు పనులు చేయిస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు కనీసం జీతాలు ఇస్తే చాలు అనే పరిస్థితికి వచ్చారన్నారు. విశాఖపట్టణంలో భూదండాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విశాఖలో దసపల్లా, బే పార్కు, వాల్తేరు భూములు, కార్తీకవనం, ప్రేమసమాజం ఇలా అనేక ఆస్తులు కొట్టేశారన్నారు. విశాఖలో ఒక ఎన్ ఆర్ ఐ తన ఆస్తి కాపాడుకోవటానికి ఎన్నో తంటాలు పడుతున్నారని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే అవసరమైన ఎత్తిపోతల పథకాలు అన్నింటిని పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకే తాను వచ్చానని చెప్పారు. మా దరిద్రం నువ్వే జగన్ అని చెప్పాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా వున్నదన్నారు.



చైతన్యరథం

# రైతు సంక్షేమానికి విధివిధానాలు

**- నారా లోకేష్ వెల్లడి**







రైతు సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను త్వరలోనే మేనిఫెస్టో రూపంలో వెల్లడించనున్నట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా



లోకేష్ తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతులను ఆదుకునే బాధ్యత తీసుకుంటుందన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం సత్యవేడు నియోజకవర్గం రాజులకండ్రిగలో ఉద్యానవన రైతులతో లోకేష్ సంభాషించారు. లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో వ్యవసాయం, ఉద్యానవనాలు, పాడిపరిశ్రమ, మత్స్యపరిశ్రమ తదితర రంగాలను అభివృద్ధి చేసినట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 50వేల [illegible]

రుణాలను దశలవారీగా రద్దుచేశారని వివరించారు. దీనివల్ల రాష్ట్రంలో 80 శాతం మంది రైతులు లబ్దిపొందారని చెప్పారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులకు నేరుగా ఆరి ఖాతాల్లోకి డబ్బులు వేసింది చంద్రబాబే అని తెలిపారు. చంద్రబాబు హయాంలో పాడిపరిశ్రమకు పలు ప్రోత్సాహకాలిచ్చి అభివృద్ధి చేస్తే, నేడు జగన్ దానిని మూలనపడేశాడని చెప్పారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధరపై రెండురూపాయలు అదనంగా ఇప్పించటంతో పాటు, ఆక్వా రైతులకు విద్యుత్ బిల్లులు తగ్గించి చంద్రబాబు ఆదుకునంరన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా చంద్రబాబు పాలనలో వ్యవసాయ, అనుబంధరంగాలు అభివృద్ధి చెందాయని వివరించారు. వేలకోట్లు వ్యయం చేసి నీటిపారుదల ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లి, కృష్ణా నదీజలాలను రాయలసీమకు తెద్చారని వివరించారు. రైతురాజ్యం తెస్తానని చెప్పిన జగన్, ప్రస్తుతం రైతులేని రాజ్యంగా చేశారని విమర్శించారు.

రైతులకు రుణాలు లేవు, సబ్సిడీపై ట్రాక్టర్ లు లేవు, డ్రిప్ లేదు, నీరు లేదు, కోల్డ్ స్టోరేజీలు, భూసార పరీక్షలు, పంట భీమా, గిట్టుబాటు ధర ఏమీ లేకుండా చేశారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రజలకు జగన్ రెడ్డి అన్నిరకాలుగా ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. దోచుకోవటం పై మినహా ఏ రంగంపైనా జగన్ రెడ్డి కి అవగాహన లేదని విమర్శించారు. చంద్రబాబు సిఎం గా వున్న సమయంలో రైతు తలసరి అప్పు రూ.70 వేలు వుంటే, ఇప్పుడది రూ.2.50 లక్షలకు చేరిందన్నారు. రైతురాజ్యం పోయి సైకో రాజ్యం వచ్చిందని ఎద్దేవా చేశారు. కేసులు భయపడకుండా రైతులు, కౌలురైతులు సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిబిఐ





ఎదురుచూస్తున్న వ్యవసాయమంత్రి రైతులకోసం ఏం చేస్తాడని ప్రశ్నించారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా నేను వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం



చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడి మనుమడిగా తన గొంతును ప్రజలకు వినిపించి, ప్రభుత్వ అక్రమాలను ఎండగడతాను అని వెల్లడించారు. నేను పడుకునే బస్సు లాక్కువెళ్లినా, నా అక్కచెల్లెమ్మలు, నాకొక చాప, దుప్పటి ఇస్తారు. నడిరోడ్డుపైనే పడుకుంటా. ప్రజలమధ్యనే వుంటా. వాళ్ళ సమస్యలపై పోరాడుతా అని లోకేష్ ప్రకటించారు.





# పోలీసుల డేగకళ్ల మధ్య సాగుతున్న యువగళం

**వందలాది పోలీసులతో కార్యకర్తలను భయపెట్టే యత్నం - 30వాహనాల్లో అనుసరిస్తూ అడుగడుగునా అడ్డంకులు**





అరాచకపాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా ముందుకుసాగుతోంది. యువనేత 21వరోజు పాదయాత్ర సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలం రాయపేడు నుంచి గురువారం ప్రారంభమైంది. పాదయాత్రకు బయలుదేరేముందు రాయపేడు క్యాంప్ సైట్ లో యువతీయువకులతో లోకేష్ సమావేశమయ్యారు. పాదయాత్రకు రోజురోజుకూ ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిస్తుండటంతో ఏవిధంగానైనా అడ్డుకోవాలని జగన్మోహన్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వందలాది మంది పోలీసులను పాదయాత్ర పొడవునా మోహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. లోకేష్ యువగళం



పాదయాత్రపై పోలీసుల ఉక్కుపాదం మోపుతున్నారు. పాదయాత్ర వెళ్తున్న రూట్ లో టిడిపి శ్రేణులు కట్టిన జెండాలు, బ్యానర్లు స్వయంగా తొలగిస్తూ పోలీసుల వాహనాల్లో తరలిస్తున్నారు. ఎన్నికల సంఘం నుండి ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే పోలీసుల ఓవర్ యాక్షన్ చేస్తున్నారు. ప్రశ్నించిన టిడిపి కార్యకర్తలు, నాయకులపై పోలీస్ జులుం. కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారు.

పోలీసుల ఓవరాక్షన్...జెండాలు, బ్యానర్ల తొలగింపు

యువనేత పాదయాత్ర దారిలో తిమ్మ సముద్రం, రాగి కుంట, కొత్తూరు, పివి కండ్రిగ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జెండాలు, బ్యానర్లను పోలీసులు గురువారం తొలగించారు. లోకేష్ పాదయాత్రని వెయ్యిమంది పోలీసులు, 30 వాహనాల్లో 20 మంది ఎస్సైలు, 10మంది సిఐలు, 6 గురు డీఎస్పీలు అనుసరిస్తున్నారు. చిన్న గ్రామంలో మాట్లాడటానికి ప్రయత్నించినా జీఓ 1 అమల్లో ఉంది మాట్లాడటానికి వీలు లేదు అంటూ మైకు లాక్కుంటున్నారు. కెవిబి పురంలో ఆఖరికి లోకేష్ నిలబడిన స్టూల్ కూడా లాక్కునే ప్రయత్నం చేశారు. లోకేష్ పాదయాత్రను అనుసరించే కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడతానికి వజ్రా వాహనంతో సహా 30 వాహనాల్లో పాదయాత్ర వెళ్లేదారిలో యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారు.

యువనేతకు అడుగడుగునా నీరాజనాలు

పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా యువనేత పాదయాత్ర ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగిపోతోంది. అడుగడుగునా జనం బ్రహ్మరథం పడుతున్నారు. గురువారం నాడు కెవిబి పురంలో భారీ గజమాలతో యువనేత సత్కరించి బాణసంచా కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. కెవిబి పురం శివార్లలోని పొలాల్లో రైతుకూలీలను కలిసిన లోకేష్ వారి సాదకబాధలు తెలుసుకున్నారు. పాదయాత్ర దారిలో ఎంఎ రాజుల కండ్రిగ వద్ద డిక్సన్ కంపెనీ ఉద్యోగులు ప్రయాణిస్తున్న బస్సును ఎక్కిన లోకేష్ తాను తెచ్చిన కంపెనీ వేలమందికి ఉద్యోగాలు కల్పిస్తోందంటూ ఆనందంతో ఉప్పొంగిపోయారు. రాగిగుంటలో ముదిరాజ్ సామాజికవర్గీయులతో లోకేష్ సమావేశమయ్యారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ముదిరాజ్ కార్పొరేషన్ పునర్నిర్మిస్తామని, ముదిరాజ్ లకు ఏపీఐఐసీ ద్వారా భూములు కేటాయించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని అన్నారు.



పాదయాత్ర దారిలో లోకేష్ కు విన్నపాలు:

ఒంటరి మహిళను... అయినా పెన్షన్ ఇవ్వడం లేదు!

-అరవ లత, కెవిబి పురం.

నాకు వివాహం కాలేదు. నా వయసు 41 ఏళ్లు. సాధారణంగా 31 ఏళ్లు నిండిన ఒంటరి మహిళలకు గత ప్రభుత్వం పెన్షన్ ఇచ్చింది. నేను రెండేళ్ల క్రితం పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నాం. కానీ మంజూరు చేయడం లేదు. ఎందుకు ఇవ్వరు అని అడిగితే..అర్హత వయసు 50 ఏళ్లకు పెంచారని చెప్తున్నారు. 50 ఏళ్లకు ఎప్పుడు పెంచారని నిలదీస్తే మాకు పనులున్నాయని తప్పించుకుంటున్నారు. పక్కన భర్తలను పెట్టుకుని ఒంటరి మహిళ అని చెప్పుకున్న వాళ్లకు కూడా పెన్షన్ ఇస్తున్నారు. నాకెందుకు ఇవ్వడం లేదు.?



సాయం కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నా

- కీసరం వరలక్ష్మి, పాతపాలెం

మాది కౌలు వ్యవసాయధార కుటుంబం. రెండు నెలల క్రితం పొలాలకు నీళ్లు సరిగా రావడం లేదని నా భర్త రాయలచెరువు తూములో పీచునార శుభ్రం చేసేందుకు దిగాడు. అందులో ఇరుక్కుపోయి చనిపోయాడు. ప్రభుత్వం చేయాల్సిన పని చేస్తే నా భర్త బతికేవాడు. ప్రభుత్వం నుండి రూపాయి సాయం కూడా అందలేదు. పెన్షన్ అడిగితే జూన్ లో వస్తుందంటున్నారు. నాకు ముగ్గురు పిల్లలున్నారు. మేము ఎలా బతకాలి.







## బీసీలపై కక్షగట్టిన జగన్ ప్రభుత్వం

సీఎం జగన్ బీసీలపై కక్షగట్టి వేధిస్తున్నారని, అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులతో పాటు ప్రశ్నించిన నేతల ఇళ్లు కూల్చివేత, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుంటూరులోని సీఐడీ విచారణకు హాజరైన టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ను కలిసి తన సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ అరాచకాన్ని, దోపిడీని ప్రశ్నించారనే నేపంతో చింతకాయల విజయ్ ను విచారణ పేరుతో వేధించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న అయ్యన్నపాత్రుడి  కుటుంబంపై జగన్ కక్ష కట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లోకేష్‌ను కలిసిన పంచాయతీరాజ్ చాంబర్ ప్రతినిధులు

సత్యవేడు నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ ప్రతినిధులు యువనేతను కలిశారు. పాదయాత్ర దారిలో లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చంద్రబాబునాయుడు సిఎంగా ఉన్న సమయంలో ఎంపిటిసి, జడ్ పిటిసిలు, స్థానిక సంస్థలకు విస్తృత అధికారాలు బదలాయించారు. మాకు గతప్రభుత్వంలో క్రమం తప్పకుండా గౌరవవేతనం ఇస్తూ గౌరవంగా చూసేవారు. గత మూడేళ్లగా ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థల అధికారాలను హరించి నిర్వీర్యం చేసింది. ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి చేయడానికి నిధుల్లేక గ్రామాల్లో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారింది. పంచాయితీరాజ్ చాంబర్ తరపున ఉద్యమాలు చేసి సాధించుకున్న మా హక్కులను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎన్నోసార్లు మంత్రులకు మా బాధలను విన్నవించినా పట్టించుకోవడం లేదు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో పంచాయితీరాజ్ వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితులను టిడిపి తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించండి. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. స్థానిక సంస్థలకు చెందిన రూ.8వేల కోట్లరూపాయలకు పైగా నిధులను దారి మళ్లించారు. స్థానిక సంస్థలకు తెలియకుండా వారి నిధులను కొట్టేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదే. టిడిపి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు తీసుకుంటాం. స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు అందజేసి గ్రామాల అభివృద్ధికి చేయూతనిస్తామని లోకేష్ అన్నారు.

## లోకేష్ ను కలిసిన గోపాలమిత్రలు

పాదయాత్ర సందర్భంగా సత్యవేడు మండల గోపాలమిత్రలు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మేము గత 20ఏళ్లుగా మూగజీవాలకు సేవ చేస్తున్నాం. ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మమ్మల్ని పక్కనబెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక మాకు ఉద్యోగ భద్రత లేదు. జీతాలు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో 2వేల మంది గోపాలమిత్రులుగా పనిచేస్తున్నాం. టిడిపి ప్రభుత్వం వచ్చాక మమ్మల్ని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాం. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్కరికీ ఉద్యోగభద్రత లేదు. వైసిపి ప్రభుత్వ నియంతృత్వ చర్యలతో అన్నివర్గాల ఇబ్బంది పడుతున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోపాలమిత్రలను పునరుద్ధరిస్తాం. గోపాలమిత్రల సమస్యలను సానుభూతితో పరిష్కరిస్తామని  లోకేష్ అన్నారు.

## అచ్చెన్న సమక్షంలో జోరుగా పార్టీలోకి చేరికలు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రజల ఇళ్లపై 'నువ్వే మా నమ్మకం' అని కొత్తగా స్టిక్కర్‌లు వేస్తాడట.. నువ్వే మా నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం అని ప్రజలు అంటున్నారు" అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలకు ప్రధాన కారకుడైన సీఎం జగనే.. ఇప్పుడు 'మీ నమ్మకం' అంటూ స్టిక్కర్ వేస్తాడట అని ఎద్దేవా చేశారు. గురువారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో అచ్చెన్నాయుడు సమక్షంలో సంతబొమ్మాళి మండలం సంతబొమ్మాళి మేజర్ పంచాయతీకి చెందిన పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీకి ఓటమి తథ్యమని, జగన్ పని అయిపోయిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులు, అరాచకం, అవినీతి, మద్యం, డ్రగ్స్, జూంద్రాంధ్రప్రదేశ్ గా మారిందన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుందన్నారు. జగన్ పాలనకు ప్రతి ఒక్కరూ చరమగీతం పాడాల్సిన అవసరం వచ్చిందన్నారు. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## బెంచ్ హంటింగ్‌పై జగన్ నోరు విప్పాలి : వర్ల



భారతి సిమెంట్స్ ఆస్తుల జప్తుకి సంబంధించి సుప్రీంకోర్టులో జరగబోయే వాదనల్లో బెంచ్ హంటింగ్ జరిగిందన్న మీడియా కథనాలపై జగన్మోహన్ రెడ్డి నోరువిప్పాలని  టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. బెంచ్ హంటింగ్ వ్యవహారంతో జగన్మోహన్ రెడ్డి తన పతనానికి తానే నాంది పలికాడు. భారతి సిమెంట్స్ ఆస్తుల జప్తుకు సంబంధించి సుప్రీంకోర్టులో జరగబోయే కేసువిచారణలో 'బెంచ్ హంటింగ్' జరిగిందని ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ సౌరవ్ దాస్ బయటపెట్టారు. బెంచ్ హంటింగ్ వ్యవహారంపై మీడియా కూడా కోడైకూస్తుంది. సుప్రీంకోర్టు 'బెంచ్ హంటింగ్' లో తనప్రమేయం లేదని జగన్మోహన్ రెడ్డి చెప్పగలడా?  సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేసిన, తెలంగాణకు చెందిన నిరంజన్ రెడ్డికి జగన్ రాజ్యసభ సభ్యత్వం ఎందుకు ఇచ్చాడు? తన అవినీతి కేసులనుంచి తనను దొడ్డిదారిన బయటపడేస్తాడనే నిరంజన్ రెడ్డికి జగన్మోహన్ రెడ్డి రాజ్యసభసీటు ఇచ్చింది నిజంకాదా? "రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దక్రిమినల్ చరిత్ర కలిగిన నాయకుడు. క్విడ్ ప్రోకోద్వారా తనతండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని రూ.43వేలకోట్లు అన్యాక్రాంతం చేశారని అతనిపై ఛార్జ్ షీట్లు వేశారు. ఆయన అవినీతి కేసులపై ఇప్పటికీ హైదరాబాద్ సీబీఐకోర్టులో వాదనలు నడుస్తున్నాయి. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జగన్మోహన్ రెడ్డిపై, అతని బృందంపై 5కేసులు నమోదుచేసింది. వారుకూడా సీబీఐకోర్టులో ఛార్జ్ షీట్లు వేశారు. సుప్రీంకోర్టు బెంచ్ హంటింగ్ వ్యవహారంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.

## లోకేష్ పాదయాత్రపై వైసిపి అక్కసు

లోకేశ్ సిమెన్స్ సంస్థ ముసుగులో అవినీతి చేసుంటే, ఆనాడు ఆ సంస్థతో జరిగిన ఒప్పందంలో ప్రధానపాత్ర పోషించిన ఐపీఎస్ అధికారి జవహర్ రెడ్డి కూడా అవినీతి చేసినట్టేనా? జవహర్ రెడ్డి అవినీతి గురించి తెలిసే జగన్, అతన్ని సీ.ఎస్ గా నియమించాడా? అని టీడీపీ హెచ్.ఆర్.డీ ఛైర్మన్ రామాంజనేయులు ప్రశ్నించారు. "లోకేశ్ యువగళం పాదయాత్ర మొదలైనో రోజునుంచీ ఆయనకు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక వైసీపీనేతలు, మంత్రులు, సాక్షిమీడియా అక్కసు వెళ్లగక్కుతోందన్నారు. లోకేశ్ బాబుపై ఎలాంటి అవినీతి కేసులున్నాయో భైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి సమాధానం చెప్పాలి.  జగన్మోహన్ రెడ్డి అక్రమార్జనకు పాల్పడి, అవినీతి కేసులపాలై 16నెలలు జైల్లో ఉన్నాడు. అలాంటి నీతిమాలిన చరిత్ర లోకేశ్ కు లేదని తెలుసుకో సిద్ధార్థరెడ్డి. సిమెన్స్ సంస్థ గురించి నీకు ఏమైనా అవగాహన ఉందా సిద్ధార్థరెడ్డి? యువతీయువకులకు స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా శిక్షణఇచ్చి, ఉపాధి, ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీప్రభుత్వంతో ఒప్పందంచేసుకున్న సంస్థ. ఆ సంస్థ ద్వారా లోకేశ్, చంద్రబాబులు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఆధారాలుంటే నిరూపించాలని గతంలోనే టీడీపీ తేల్చింది.  దానిపై ఇప్పటివరకు వైసీపీ నోరెత్తలేదు.. ఇవాళ కావాలనే పనిగట్టుకొని మరలా సిద్ధార్థరెడ్డి అవే  ఆరోపణలు చేశాడు. వైసీపీనేతలు ఉత్తుత్తి ఆరోపణలు చేయకుండా వాస్తవాలు గ్రహించి మాట్లాడితే మంచిదని ఆయన హితవు పలికారు.

## జగన్ ఒత్తిడితోనే విమర్శలు

తండ్రి అధికారంతో వేలకోట్ల అవినీతికి పాల్పడి, 16నెలలు జైల్లో ఉండి వచ్చిన వ్యక్తి కింద పనిచేస్తున్నవారు సిగ్గులేకుండా లోకేశ్ పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. "యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డికి నిద్రలేని రాత్రులు మిగులుస్తోంది. జగన్ ఒత్తిడితోనే వైసీపీనేతలు లోకేశ్ పై విమర్శలు చేస్తున్నారు. రూ.43వేలకోట్ల ఆస్తుల్ని జప్తు చేయించుకొని, 16నెలలు జైల్లో ఉండివచ్చిన వ్యక్తి కింద పనిచేస్తున్న వారిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. చంద్రబాబు లక్షలకోట్ల అవినీతిచేశాడని పుస్తకాలు వేసిన జగన్మోహన్ రెడ్డి, పైసా అవినీతిని కూడా రుజువుచేయలేకపోయాడు.

### సోషల్ మీడియాలో పోస్టులపై అక్రమ కేసులా ?

జగన్ పాలనలో తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది.  సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే అక్రమ కేసులు బనాయించటం దుర్మార్గం. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాల్ని, వైసీపీ నేతల అక్రమాల్ని ప్రశ్నించిన వారిని అక్రమ కేసులతో వేధిస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి నియంత పాలన లేదు. వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాస్తోంది. టీడీపీ కార్యకర్తలపై  తప్పుడు కేసులు పెడితే సహించేది లేదన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రజలు అభద్రతాభావం నుండి బయటపడాలి. నిత్యావసర ధరలు తగ్గాలి. ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే ఈ వైసిపి ప్రభుత్వ పాలన నుండి విముక్తి చెందాలి.టిడిపి అధికారంలోకి రావాలి.
- కోరాడ రాజబాబు, భీమిలి టిడిపి ఇంచార్జి



# టిడిపి కుటుంబ సాధికార సారధుల్లో 50 శాతం మహిళలే



రాష్ట్రంలో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు టీడీపీ ఒక కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రజలకు మరింత అండగా నిలబడేందుకు, ప్రజాసమస్యలపై తక్షణమే స్పందించేందకు తెలుగుదేశం పార్టీ ఆధర్వర్యంలో కుటుంబ సాధికార సారధి నియమకం చేపట్టింది. రాష్ట్రంలో ఇక ప్రతి 30 కుటుంబాలకు ఒక కుటుంబ సాధికార సారధి ఉంటారు. వీరు తెలుగుదేశం పార్టీ విధానపరమైన నిర్ణయాలను వారి పరిధి లోని కుటుంబాలకు తెలియ జేయడం తో పాటు పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ అంశాల గురించి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు ప్రజలకు అందిస్తున్నారు. నియోజక వర్గానికి 2,500 నుండి 3,000 మంది సాధికార సారథులు ఉంటారు. ఈ నియమాకాల్లో 50 శాతం మహిళలకు అవకాశం కల్పిస్తారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని డిజిటల్ రూపంలో డేటాను సేకరిస్తారు. అంతే కాకుండా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ దృష్టికి తీసుకు వెళ్తారు. క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలు తెలుసు కోవడం ద్వారా సూక్ష్మ స్థాయి మ్యానిఫెస్టో రూప కల్పనకు ప్రణాళికలు రూపొంది స్తారు.పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కుటుంబ సాధిత సారధి వారి పరిధిలోని కుటుంబాల ప్రగతికి అవసరమైన చర్యలు తీసుకునేలా పని చేస్తారు. బూత్ లెవల్ లో ప్రతి ఇంటికి ఈ సారధులు వారధులుగా పని చేస్తారు. పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్‌చార్జ్‌లు అందరినీ కుటుంబ సాధికార సారధులుగా పిలుస్తారు. అవసరమైన చోట్ల నియామకాలు చేపట్టి బాధ్యతలు అప్పగిస్తారు. ప్రతి నియోజక వర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుంది. పార్టీ కి ప్రజలకు మధ్య మరింత అనుసంధానం కోసం ఈ విభాగం పని చేస్తుంది. ఇప్పటికే పార్టీ స్ట్రక్చర్ లో ప్రతి 25 వేల ఓట్లకు ఒక క్లస్టర్ ఇన్‌చార్జ్‌ని, 5 వైలకు ఓట్లకు ఒక యునిట్ ఇన్‌చార్జ్‌ని, 1000 ఓట్లకు బూత్ ఇన్‌చార్జ్‌ని నియమించడం జరిగింది. ఇక నుంచి ప్రతి 30 కుటుంబాలకు ఓ కుటుంబ సాధికార సారథిని టీడీపీ నియమిస్తుంది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



టిడిపి మాజీ శాసనసభ్యులు, నెల్లిమర్ల నియోజకవర్గ ప్రస్తుత ఇన్‌చార్జ్ బంగారు రాజును ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు మర్యాదపూర్వకంగా కలిసారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురించి మాజీ ఎమ్మెల్యే పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.



తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి . విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు మర్యాదపూర్వకంగా కలిసారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురించి వారిద్దరు చర్చించారు.

# భీమిలిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం



భీమిలి నియోజకవర్గ పరిధి పద్మనాభం మండలం నరసాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వాటిని రాసుకొని వారి సమస్యల పై భరోసా కల్పించడానికి రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను చర్చించి వాటిని ఏరకంగా పరిష్కరిస్తామో ప్రజలకు వివరించి గ్రామ స్థాయి నుండి మ్యానిఫెస్టో రూపకల్పన జరుగుతుందని మన సమస్యలు మనమే తీర్చుకునే విధంగా కింద స్థాయి నుండి పరిపాలన సాగిద్దామని తెలియ జేస్తూ, ఈ సైకో వై ఎస్ ఆర్ సి పి పాలన 16 నెలల్లో ముగుస్తుంది, ఆ పై వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత మన అందరిపై ఉందని ప్రజలు అభద్రతాభావం నుండి బయటపడాలన్నా నిత్యావసర ధరలు తగ్గాలన్న ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే ఈ వైసిపి ప్రభుత్వ పాలన నుండి విముక్తి చెందాలన్నా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునే అవసరం మన రాష్ట్రానికి ఉందని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి తోపా టు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలా వతి తుని వలస మాజీ సర్పంచ్ ఆర్ ఏ ఎస్ మూర్తి తదితర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.



విజయనగరం జిల్లా లక్కవరపు కోటలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ వేపాడు చిరంజీవిరావు పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీగా విద్యాధికులు చిరంజీవిరావుని గెలిపించుకుని టీడిపి సత్తా చాటాలని ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సీనియర్ టిడిపి నాయకురాలు కోళ్ళ లలితకుమారి, ముఖ్య టీడిపి నేతలు పిలుపునిచ్చారు. పట్టభద్రులు తనకు అండగా నిలిచి గెలిపించాలని, చిత్తశుద్ధితో ఉత్తరాంధ్ర అభివృద్ధికి అంకితమవుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు అన్నారు.



తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర ,రాష్ట్ర మంత్రివర్యులు, మాజీ శాసనసభ సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గూర్చి మాజీ మంత్రి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్మోహన్ రెడ్డిలాగా లోకేశ్ బాబు అవినీతిపరుడు కాదు. జైలుకెళ్లిన వాడు కాదు. ప్రజలకోసం. రాష్ట్రంకోసం పాదయాత్రచేస్తున్న వ్యక్తిని అడ్డుకుంటూ అధికారులు, ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతోంది.
- నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే

# బుగ్గనకు పది ప్రశ్నలు

1. విశాఖ ఒక్కటే రాజధానని, శ్రీబాగ్ ఒప్పందం మేరకే ఈ నిర్ణయమని, మీకున్న పైత్యాన్ని బహిరంగంగా వెల్లడించారు కదా! శ్రీబాగ్ ఒప్పందంలో విశాఖ రాజధానని ఉన్నదా? ఆ ఒప్పందాన్ని మీరు అసలు చదివారా?

2. కర్నూలు న్యాయ రాజధానని నిన్నటి వరకు ఊరించారు, ఊదరగొట్టారు, ప్రాంతీయ విద్వేషాన్ని రెచ్చగొట్టారు. లోపభూయిష్టమైన చట్టాన్ని కూడా తెచ్చారు. హైకోర్టు తీర్పు తమకు వ్యతిరేకంగా వస్తుందని ఊహించి ఆ చట్టాన్ని భేషరతుగా రద్దు చేసుకున్నారు. తాజాగా మూడు రాజధానులన్నది తప్పుడు అవగాహన, ఒకటే రాజధాని, అది విశాఖ మాత్రమేనని సెలవిచ్చారు. అమరావతి రాజధాని అంశంపైన విద్వేషపూరితమైన, విధ్వంసకర విధానాన్ని అమలు చేసినందుకు రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పే విజ్ఞత మీకున్నదా?

3. "హైకోర్టు ప్రిన్సిపల్ బెంచ్"ను కర్నూలులో ఏర్పాటు చేస్తామంటూ మళ్ళీ మోసపూరిత ప్రకటనలు ఎందుకు చేస్తున్నారు? ఆ అధికారం మీకులేదని తెలుసుకొని, మీరు తెచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకున్నారు. మోడీ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. తమ పరిధిలో లేదని మోడీ ప్రభుత్వం కూడా చేతులెత్తేసింది కదా! హైకోర్టు అమరావతిలోనే ఉందని, ఉంటుందని సుప్రీం కోర్టుకు మీ ప్రభుత్వమే కదా! విన్నవించింది? మరి, "హైకోర్టు ప్రిన్సిపల్ బెంచ్"ని ఎలా ఏర్పాటు చేస్తారు? ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో "ప్రిన్సిపల్ సీట్" అని పేర్కొన్నారు. మీరేమో 'ప్రిన్సిపల్ బెంచ్" అన్నారు. కొన్నాళ్ళ తర్వాత నాలుక మడతేసి "హైకోర్టు బెంచ్" అంటారేమో! అవునా?

4. రాయలసీమను గురించి మాట్లాడే మీరు కృష్ణా నది యాజమాన్య బోర్డును కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని కర్నూలులో కాకుండా విశాఖలో పెట్టమని సిఫార్సు చేసిన జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో ఎలా కొనసాగుతున్నారు?

5. బచావత్ ట్రిబ్యునల్ నికరజలాలు కేటాయించిన రాయలసీమ ప్రాంత ప్రాజెక్టులు తుంగభద్ర ఎగువ కాలువ, తుంగభద్ర దిగువ కాలువ, కె.సి. కెనాల్ కు, శ్రీశైలం జలాశయం ఆధారంగా నిర్మించబడిన - నిర్మాణంలో ఉన్న ఎస్.ఆర్.బి.సి., తెలుగు గంగ, హంద్రీ - నీవా, గాలేరు - నగరి, వెలిగొండ ప్రాజెక్టులకు ముప్పుగా పరిణమించబోతున్న ఎగువ భద్ర ప్రాజెక్టును మోడీ ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, వార్షిక బడ్జెట్ లో రు.5,300 కోట్లు కేటాయిస్తే నోరు మెదపకపోగా బడ్జెట్ బాగుందని మీరే కదా కితాబిచ్చారు?

6. తుంగభద్ర నదిపై కర్నూలు జిల్లాలో నిర్మిస్తామన్న గుండ్రేవుల ప్రాజెక్టు ఏమయ్యింది? ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మించాక తుంగభద్ర డ్యాం దిగువన నిర్మించ తలపెట్టిన గుండ్రేవులకు నీళ్ళు ఎక్కడ నుండి వస్తాయి?

7. హంద్రీ - నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువను విస్తరిస్తామన్నారు కదా! ఎందుకు విస్తరణ పనులను చేపట్టలేదు?

8. మీరు రాష్ట్ర ఆర్థిక మంత్రి కదా! గాలేరు - నగరి సుజల స్రవంత రెండవ దశకు ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ఎందుకు అటకెక్కించింది? ఆ ప్రాజెక్టు ప్రతిపాదిత ఆయకట్టు ఎక్కడుందో తమరికి తెలుసా? ఎప్పుడైనా ఆ ప్రాంతానికి వెళ్ళారా?

9. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014లో కడప ఉక్కు కర్మాగారాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు కదా! మోడీ ప్రభుత్వాన్ని ఎందుకు డిమాండ్ చేయలేక చేతులెత్తేశారు?

10. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014లో వెనుకబడ్డ రాయలసీమ - ఉత్తరాంధ్ర అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు కదా! దాని కోసం మోడీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేక పోతున్నారు?

- టి.లక్ష్మీనారాయణ
ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి
అధ్యయన వేదిక

## ముఖ్యగమనిక


తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## పాదయాత్ర దండయాత్రలా మారేలా చేయొద్దు : జి. దీపక్‌రెడ్డి




యువగళం పాదయాత్ర దండయాత్రగా మారేలా చేయొద్దని ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరుతున్నామని టీడీపీ ఎమ్మెల్సీ జి.దీపక్ రెడ్డి అన్నారు. "లోకేశ్ పాదయాత్ర ఇప్పటికి 7 నియోజకవర్గాల్లో పూర్తయింది. ప్రతి నియోజక వర్గంలో స్థానిక ఎమ్మెల్యేల అవినీతిపైనే ప్రజలనుంచి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. రాష్ట్రస్థాయిలో జగన్ రెడ్డి దోపిడీ, జిల్లాస్థాయిలో ఆయన నియమించిన పాలెగాళ్ల దోపిడీ, నియోజకవర్గం స్థాయిలో వైసీపీఎమ్మెల్యేల దోపిడీ.. ఇదీరాష్ట్రంలో పరిస్థితి. వైసీపీప్రభుత్వంలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లు, కష్టాలు, బాధలే పాదయాత్రలో లోకేశ్ ప్రజలసమస్యలు, వారిబాధలపై మాట్లాడుతుంటే, వైసీపీనేతలు ఆయన్ని తిట్టడంమీదనే దృష్టిపెడుతున్నారు. ప్రజాసమస్య లు, వారికష్టాలు వైసీపీఎమ్మెల్యేలకు పట్టవా? లోకేశ్ పాదయాత్రేలక్ష్యంగా అధికారపార్టీనేతలు వైసీపీసోషల్ మీడియాలో రోజు 50వరకు వీడియోలు వదులుతున్నారు. లోకేశ్, టీడీపీ నేతల్ని దూషించడం, విమర్శించడమే లక్ష్యంగా వైసీపీసొంతమీడియా, సోషల్ మీడియా పని చేస్తోంది. సాక్షి ఛానల్ లో లోకేశ్ పాదయాత్రపైనే గంటలకొద్దీ కథనాలు నడుస్తున్నాయి. లోకేశ్ లక్ష్యంగా, ఆయన భజనలోనే జగన్ సొంతమీడియా మునిగితేలుతోంది. పోలీసులు ఏదో రకంగా లోకేశ్ పాదయాత్ర ఫెయిల్ చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. పబ్లిక్ మీటిం గ్ జరగే ప్రదేశానికి 3కిలోమీటర్ల ముందే లోకేశ్ ను అడ్డుకుంటున్నారు. అలానే ప్రజల్ని కూడా అక్కడినుంచి తరిమేస్తున్నారు. పాదయాత్ర అనుమతికోసం రోజులో కనీసం 30సార్లు పోలీసులు చుట్టూ తిరుగుతున్నాం. ప్రతిరోజూ ఇదేతంతు. ఎస్ఐ స్థాయి అధికారులు లోకేశ్ పాదయాత్రకు ముందే వెళ్తూ, టీడీపీజెండాలు, ఫ్లెక్సీలు, కార్యకర్తలు లేకుండా చేస్తున్నారు. వారి వెనకాలే రెవెన్యూసిబ్బంది కూడా టీడీపీకార్యక్రమాలను అడ్డుకోవడానికి వెళ్తున్నారు. టీడీపీ జెండాలు కట్టకముందే వ్యాన్ లో ఉన్న టీడీపీజెండాల్ని ఉదయం పోలీసులు తీసుకె ళ్లారు. మాపార్టీ జెండాలు పోలీసులు దొంగిలించారనే చెప్పాలి. జెండాలు ఎందుకు తీస్తున్నారంటే ఎన్నికలకోడ్ అమల్లో ఉందన్నారు. ఎన్నికలకోడ్ ఉంటే జెండాలు, ఫ్లెక్సీలు కట్టకూడదని నిబంధన ఉందా? యువగళం పార్టీయాత్రకాదు, యువగళం జెండాలు, లోగోలు అన్నీవేరు. అదే విషయం పోలీసుల్ని అడిగితే, పైనుంచి మాకు ఆదేశాలున్నాయంటున్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఓటు వేయాలి : ఉన్నం హనుమంతరాయ చౌదరి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయండని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి అన్నారు.
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి ప్రారంభించారు. భోజన విరామ సమయంలో ఆర్డీఓ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం, పట్టణ, రూరల్ సర్కిల్ కార్యాలయాలు, ట్రెజరీ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని ఉద్యోగస్తులను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాయల శ్రీనివాసులు, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల తిప్పారెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సందీప్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి గోవిందరెడ్డి, చిన్నమల్ల చౌదరి, జయప్ప, మాజీ ఎంపీటీసీ దొణతిమ్మ చౌదరి, షామీర్, రంగప్ప, పాలబండ్ల రామన్న, బేల్దారి రామంజి, మునీర్, సీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా ?: ఎం వి ప్రణవ్ గోపాల్



వైసిపి పాలనలో జరిగిన అవినీతిపై బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా? అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. రాజకీయాలలో నూనుగు మీసాలు కూడా రాని బచ్చాగాడివి నారా లోకేష్ ని విమర్శించే స్థాయి లేదు. యువతకు మాయ మాటలు చెప్పి ఫ్యాక్షన్ వైపు తిప్పి వారి జీవితాలను నాశనం చేసే నైజం మీది. రాష్ట్ర ప్రజలపై 10 లక్షల కోట్ల అప్పుబారం వేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడం సంక్షేమమా? విద్యార్థులకు యువతకు వైసిపి చేసిన సంక్షేమం ఏమిటో బహిరంగ చర్చకు సిద్ధమా? ఉద్దానంలో నేటికీ కిడ్నీ బాధితుల సమస్యలు అలాగే ఉన్నాయి. దమ్ముంటే చర్చకు రావాలి. రాష్ట్రంలో జరుగుతుంది సంక్షేమం కాదు క్షామం వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇసుక మైనింగ్ మద్యం ఎర్రచందనాలలో వేసిన అవినీతి అక్రమాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టిస్తుంది. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే రాసి పెట్టుకో బైరెడ్డి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

తాడేపల్లిలో సీఎం, డీజీపీ కార్యాలయాలు ఉన్నప్పటికీ మహిళలకు భద్రత లేదు. ఎస్తేర్ రాణి హత్యకు పోలీసుల ఉదాసీన వైఖరే కారణం. తప్పుడు మార్గంలో నడుస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

– వర్ల రామయ్య, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు





## జగన్ తీరుతో రాష్ట్రం అధోగతి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని 19, 20 డివిజన్‌లలో నిర్వహించి ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకొని వారికి అండగా ఉంటామని ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ జగన్ రెడ్డి తీరుతో రాష్ట్రానికి పరిశ్రములు వచ్చే పరిస్థితి లేదని, దాని వల్ల రాష్ట్రంలో యువత పక్క రాష్ట్రాలకి తరలిపోతున్నారని, పేద ప్రజలకు టీడీపీ హయాంలో నిర్మించిన గృహాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకి గురి చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు.



## ప్రజాభిప్రాయ సేకరణ

మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో ముడవ రోజు జరిగిన "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలు, అక్రమ ఇసుక విధానం, విద్యుత్ ఛార్జీలు పెంపు వంటి అనేక సమస్యల గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వ పనితీరు గురించి పామర్రు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా సమాచారం సేకరించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

జగన్ పరిపాలనలో రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందని తండా వాసి కొర్రా భాస్కర్ రావు అన్నారు. విస్సన్నపేట మండలం చంద్రుపట్ల తండాలో తెదేపా నాయకులతో కలిసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ శావల దేవదత్, క్లస్టర్ ఇన్చార్జి శ్రీ కవులూరి రాజా. తండా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కొర్రా తండాలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఇదేం కర్మ కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యల మీద ప్రజాభిప్రాయం సేకరించారు.



తెనాలి నియోజకవర్గం కొలకలూరు గ్రామంలో జరిగిన జనజాగృతి యాత్ర, ఇదేమికర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్.



## పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ జాతీయ కోశాధికారి,నియోజవర్గ టిడిపిఇంచార్జ్ శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వత్సవాయి మండలం మాచినేనిపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గోని గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కార మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ రామకృష్ణ మూర్తి,ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ చావా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## "జగనాసుర రక్త చరిత్ర" పుస్తకం ఆవిష్కరణ



"జగనాసుర రక్త చరిత్ర పుస్తకం" విడుదల చేసిన ప్రత్తిపాటి మన రాష్ట్రంలో జగనాసుర రాక్షస పాలన కొనసాగుతుందని ఇది ప్రజలు గుర్తించాలని మాజీ మంత్రి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. టిడిపి రూపొందించిన "జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని" ఈరోజు ప్రత్తిపాటి, వారి స్వగృహంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, సొంత చిన్నాన్నను చంపుకున్నారని విమర్శించారు. గుండెపోటుతో చనిపోయారని ముందుగా జగన్నాటకం ఆడి, ఆ తరువాత హత్య జరిగిందని తేలింది అన్నారని, ఎవరు పాత్ర ఉందో ప్రజలందరికీ తెలుసునని, జగన్మోహన్ రెడ్డి కుటుంబం అధికారంలో ఉన్న లేకపోయినా సిబిఐ చుట్టూ తిరుగుతున్నారని, ఇటువంటి వారు మన పాలకులు కావడం రాష్ట్రానికి పట్టిన ఖర్మగా అభివర్ణించారు. సొంత చెల్లిని పక్క రాష్ట్రానికి తరిమేసారని, తల్లిని కూడా సాగనంపారన్నారు. సొంత కుటుంబ సభ్యులకే దిక్కు లేకపోతే ప్రజలను ఎలా పాలిస్తారన్నారు. సొంత ఎజెండాతో పరిపాలిస్తున్నారు తప్ప, రాష్ట్రాన్ని గురించి కాదన్నారు. జగన్ నిజస్వరూపాన్ని గుర్తించిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని, ఇదే జగన్ విశ్వరూపం అన్నారు. ప్రజలు సైతం గుర్తించి మన రాష్ట్రాన్ని కాపాడేందుకు అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు గారికి పట్టం కట్టాలన్నారు. లేని పక్షంలో మరో శ్రీలంక, మరో పాకిస్తాన్ గా రాష్ట్రం మారుతుంది అన్నారు.

## మహిళలకు భద్రత ఎక్కడ ?



తాడేపల్లి సీఎం ఇంటికి కూతవేటు దూరంలో ఇటీవల జరిగిన ఎస్తేర్ రాణి హత్యను ఖండించి ఎస్తేర్ రాణి ఆత్మకు శాంతి చేకూరాలని మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సంధ్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసానికి దగ్గరలో మైనర్ బాలిక ను కిరాతకంగా హత్య చేస్తే ఈ కసాయి ముఖ్యమంత్రి ఎం చర్యలు చేపట్టారు చెప్పాలి. రాష్ట్రంలో మహిళలకు అసలు భద్రత లేకుండా పోయింది. విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు, మందు, గంజాయి రాష్ట్రంలో లభ్యమవుతుంది. సీఎం చేతకాని తనం వల్ల మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగి పోతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన పోలిసులు జగన్‌కు ఊడిగం చేస్తున్నారు. మహిళ హెూం మినిస్టర్ వున్నా మహిళలపై దాడులు ఆగడం లేదు, మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు.

## మేం కూడా కొడాలి నానిని తిట్టగలం : బుద్ధా వెంకన్న



సిబిడి కార్యాలయంలో విచారణ కు చింతకాయల విజయ్ హాజరు కానున్నారు. ఆయనకు మద్దతుగా సిబిడి కార్యాలయానికి బుద్దా వెంకన్న బయలుదేరారు. కొడాలి నాని ఊర కుక్క అంటూ మండిపడ్డ బుద్దా వెంకన్న, లోకేష్ పాదయాత్ర ప్రారంభం కావడంతో పిచ్చి కుక్కలను జగన్ రోడ్ల మీదకు వదిలాడాని బుద్ధ వెంకన్న అన్నారు. గుడివాడ లో జేబులు కొట్టేసే నాని చంద్రబాబు ను తిట్టడం హాస్యాస్పదంగా ఉంది. మేము కూడా జగన్మోహన్ రెడ్డి ని అనగలం. నువ్వు అసలు వైసిపి లోకి ఎప్పుడు వెళ్లావురా. కోటం రెడ్డి ఎప్పటి నుంచో ఉన్నాడు... ఆయన బాధ కలిగి మాట్లాడాడు. 2024ఎన్నికల తర్వాత వైసిపి పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడకపోతే నాని అనే ఊర కుక్కకి తగిన బుద్ధి చెబుతాం అని అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## దక్షిణ కోస్తా



జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద, బడుగు, బలహీన వర్గాలు తీవ్రంగా నష్టపోయారు. అబద్ధపు హామీలను ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. గత టిడిపి ప్రభుత్వంలోని ప్రజా సంక్షేమ పథకాలు రద్దుచేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు.

– ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు టిడిపి ఇన్‌చార్జి

# కావలిలో రౌడియిజాన్ని అణగదొక్కుతాం : మాలేపాటి



కావలి పట్టణ 40వ వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇందార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం 26వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని జండా చెట్టు సెంటర్ ఖాదర్ వలీ దర్గా నందు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. వార్డులోని మహిళలే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తుందని చెబుతూ.. ఈ చెత్త పన్ను ఏంటి మా ఖర్మ అంటూ వాపోయారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి పట్టణంలోనే కాక రాష్ట్రమంతా రౌడీ రాజ్యం సాగుతుందని వెంటనే అణచకపోతే ప్రజలు బ్రతికే పరిస్థితుల్లో లేరని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలకడానికి రాష్ట్ర భవిష్యత్తు కోసం పగలు రేయి అనక శ్రమిస్తున్న నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## యువనేత డాక్టర్ కోడెల శివరాం సంఘీభావం

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు, తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు చింతకాయల విజయ్‌కి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం సంఘీభావం తెలిపారు. విచారణ పేరుతో సిఐడి అధికారులు ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల విజయను అక్రమంగా అరెస్టు చేయడాని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత, ఐ టీ డి పి ఆధ్వర్యంలో గురువారం గుంటూరు నగరంలోని పార్టీ కార్యాలయం వద్దకు వెళ్లి తమ పార్టీ నాయకుడు అయ్యన్నపాత్రుడునీ మర్యాదపూర్వకంగా కలుసుకొని తమ పూర్తిస్థాయి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును కలిసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నేతలకు అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు .

## టిడిపితోనే సంక్షేమం సాధ్యం : ముత్తుముల అశోక్ రెడ్డి



ప్రకాశం జిల్లా, గిద్దలూరు నగర పంచాయతీలోని 16వ వార్డు, పాములపల్లి రోడ్డులో స్థానిక టిడిపి నాయకులు గోపారపు గోపాల్ రెడ్డి, సయ్యద్ వలి, సయ్యద్ నాయబ్ రసూల్‌లు నిర్వహిం దిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటించి వైసిపి నాలుగేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి అభిప్రాయాలను సేకరించారు. వార్డులో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా నష్టపోయారని, ఎన్నికలకు ముందు అనేక అబద్ధపు హామీలను ఇచ్చి నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని.



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు,నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు , నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిఅబ్దుల్ అజీజ్ పిలుపు మేరకు 6 వకస్టల్ ఇంచార్జ్ దొడ్డపనేని రాజానాయుడు సూచనలతో ఉప్పు భాస్కర్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని 27వ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్, సావిత్రి నగర్ లోని ఏరియాలలో ఇంటింటికి తిరిగి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా నాయకురాలు భట్టా ప్రమీల , చెన్నారెడ్డి సునైనా రెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



గూడూరు నియోజకవర్గం పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 34వ రోజు కొనసాగుతున్న అన్న కాంటీన్



ఇంటింటికి తెలుగుదేశం, మన గూడూరు – మన సునీల్ ఇంటింటికి తెలుగుదేశం పాదయాత్ర 6వ రోజు పర్యటనలో భాగంగా, జానకిరాం పేట సాయిబాబు మందిరం ప్రాంతం నందు పర్యటిస్తున్న మాజీ శాసనసభ్యులు, పాశిం సునీల్ కుమార్.



కనిగిరి మండలం చల్లగిరగల పంచాయతీలోని నందన మారెళ్ళ గ్రామం నందు ఇదేం కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు బేరి పుల్లారెడ్డి చల్లగరగల రమణయ్య పచ్చ వెంకటేశ్వర్లు, నరసింహారావు, రమణయ్య, శవలం, సుబ్బారావు, పిచ్చాల శ్రీనివాస్ రెడ్డి, గోపి, అశోక్, వంగెపురం యోహాను, ఒంగెపురం ఆరోను, గార్లపాటి నారాయణ, గార్లపాటి కొండలరావు, రాజశేఖర్ రావు, వెంకటేశ్వర్లు, చెరువులూరి రాంబ్రహ్మం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పి సి పల్లి ,పేద ఇర్లపాడు గ్రామ పంచాయతీ లో కోదండరాంపురం గ్రామంలోని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వర్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు దేవరపు కొండప నాయుడు, మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



"నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేర్చలేదు. అందువల్ల వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించి నిరూపించాలి. - పల్లె రఘునాథ్‌రెడ్డి, మాజీ మంత్రి



## ఇంటింటికి టిడిపి ప్రచారం

ప్రొద్దుటూరు రూరల్ మండలం పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, గోపవరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, పట్నం మా భాష, గోపవరం గౌస్, లాయర్ గుర్రప్ప, సిద్దయ్య ఆవల నడిపి దస్తగిరయ్య.టీడీపీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం వెల్లాల, కుమ్మరపల్లి గ్రామం పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జి.శివ శంకర్ రెడ్డి, కె.సుదర్శన్ రెడ్డి, మాబు హుస్సేన్, పుల్లన్న, నవీన్,సుధాకర్, నరసయ్య వడ్డే రవి, రాజుపాలెం మండల కన్వీనర్ అని రెడ్డి విశ్వనాథరెడ్డి, వెలవలి జాకీర్, అర్కట వేముల కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అక్రమ అరెస్టుని ఖండిస్తున్నాం.



ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.వి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్. బీసీ నాయకుడు బొర్ర రామాంజనేయులు, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి , టి.యెస్.టి.యు.సి. పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసులు, ఐ.టిడిపి టౌన్ ఇంచార్జ్ శంషుద్దీన్, మెరువా మూర్తి, 9వ వార్డు కరిముల్లా, సురేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## పామిడిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు శ్రీ. ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు పట్టణ కన్వినర్ జింకల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్లమెంట్ రైతు సంగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పామిడి పట్టణం 20వ వార్డు నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. వార్డులోని ప్రజల సమస్య తెలుసుకుంటు, జగన్ రెడ్డి వచ్చాక నిత్యవసర సరుకులు, విద్యుత్ చార్జీలు,గ్యాస్,పెట్రోల్, డీజిల్, ఎలా పెరిగిపోయాయో ప్రజలకు వివరించారు. ఈ ధరలు తగ్గాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరడమైనది. వారి సమస్యలు నమోదు చేసుకుని 9261292612 నెంబర్ కు మిస్ కాల్ ఇప్పించడం జరిగింది..

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి ప్రచార కరపత్రాల విడుదల



తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచార కరపత్రాలను మేదాపురం పంచాయితీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ చౌదరి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. లెజిస్లేటివ్ కౌన్సిల్ లో రాయలసీమ తరపున తన గళం వినిపించి యువతకు, ప్రాంతానికి న్యాయం చేయగల సత్తా భూమిరెడ్డికి ఉందని కావున గ్రాడ్యుయేట్లు అందరూ తెలుగుదేశం పార్టీకి మొదటి ఓటు వేసి ఆయన్ను గెలిపించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



ఈరోజు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల మండలం మాలపాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన ఎర్రగుంట తెలుగుదేశం పార్టీ బాధ్యులు మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో. బసిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటాపురం బ్రహ్మానందరెడ్డి శ్రీనివాసుల రెడ్డి.వీరారెడ్డి. చంద్రఓబుళ రెడ్డి మాలపాడు గ్రామం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నతోట గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలం పొన్నతోట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు,జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మలూరు మల్లికార్జున, గ్రామ కార్యదర్శి మంటి రాజు,స్కూల్ కమిటీ చైర్మన్ కొండలరావు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వైసిపి పాలనంతా అరాచకమే



ఏపీలో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం జరగదని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి భ్రమల్లో బతుకుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు అన్నారు. గత మూడున్నరేళ్లుగా అధికారంలో ఉండి ఒక్క కేసులోనైనా తెలుగుదేశం చేసిన అవినీతిని నిరూపించగలిగారా? కొడాలి నాని పగటివేషగాడు, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కొత్త బిచ్చగాడు అంటూ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో అరాచకం రాజ్యమేలుతుంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారు. నారా లోకేష్ గారిని విమర్శించే స్థాయి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిది కాదు అని ఆరేటి మహేష్ విమర్శించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఏ అక్కచెల్లెళ్లనైతే బుగ్గలు నిమిరి, నుదిటిపై ముద్దులు పెట్టి ఓట్లు వేయించుకున్నవో వారికి వద్దకు ఇప్పుడు ఒక్కసారి సెక్యూరిటీ లేకుండా వచ్చే దమ్ముందా సిఎం జగన్.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## టిడిపి జెండాలు ఫ్లెక్సీలు తొలగించిన పోలీసులు

సత్యవేడు నియోజకవర్గం కేవీబీ. పురం మండలంలో గురువారం పలుచోట్ల టిడిపి జెండాలు ఫ్లెక్సీలను పోలీసులు తొలగించారని మండల టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కేసులు పెడతామంటూ బెదిరించారని చెప్పారు. అనంతరం పోలీసు వాహనంలో ఉన్న జెండాలను టిడిపి నాయకులు తీసుకున్నారు. కాసేపు పోలీసులకు టిడిపి నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను ఆలింగనం చేసుకున్న గాలి భాను



మాజీ మంత్రి నారా లోకేష్ బాబును సత్యవేడు నియోజకవర్గం కేవిబిపురం మండలంలో నగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ గురువారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ను ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు కేసులో బెయిల్ పై విడుదలైన తెలుగుదేశం పార్టీ మహిళ నేతల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రైతు కూలీల సమస్యలపై లోకేష్ ఆరా

సత్యవేడు నియోజకవర్గం కేవీజీ. పురం మండలంలోని పొలాల్లో పనిచేస్తున్న రైతులు, రైతు కూలీలతో మాజీ మంత్రి నారా లోకేష్ బాబు గురువారం మధ్యాహ్నం కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కోరిక మేరకు సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. నారా లోకేష్ బాబు నువ్వు కలవడం ఆనందంగా ఉందని చెప్పారు. పొలాల వరకు వస్తారని తాము అనుకోలేదని చెప్పారు.

## 'టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి'



తూర్పు రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి రొంపిచర్ల లో గురువారం కోరారు. మార్చి 13వ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి శ్రేణులు అందరూ కంచర్ల శ్రీకాంత్ గెలుపుకి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ నాయుడు, ఉయ్యాల రమణ, హరిబా బు, మునీంద్ర, నూరుల్లా, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# టిడిపితోనే అభివృద్ధి సాధ్యం



టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ అభిమాన సంఘ నాయకులు, అభిమానులు యువనాయకులు గొండు శంకర్ ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరారు. నగరంలోని విశాఖ ఏ కాలనీలోని గొండు శంకర్ కార్యాలయంలో వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. టిడిపితోనే తమకు భవిష్యత్తు ఉంటుందని యువత నమ్ముతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ శంకర్, టీఎస్ఎన్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ దొండపాటి నవీన్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రెడ్డి శంకర్, జిల్లా కళ్యాణ రామ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఎన్ టి ఆర్ టౌన్ అధ్యక్షులు బుర్రి మధు, రెల్లి వీధి శంకర్, రాము, రవి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందింది టిడిపి హయాంలోనే: టిడిపి ఇంచార్జ్

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని 16 వ వార్డులో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి టిడిపి హయాంలోని నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమానికి ముందు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి ఇన్చార్జ్ అశోక రెడ్డి వచ్చే ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలను ఆదుకోవడమే టీడీపీ ధ్యేయం: బీటెక్ రవి



ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడమే టీడీపీ ధ్యేయమని టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. గురువారం వేంపల్లెలోని టిడిపి నాయకుడైన కాటా రామయ్య ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇంటిలో విశాంత్రి తీసుకొంటున్న రామయ్యను బిటెక్ రవి పరామర్శించారు. అలాగే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎలాంటి సహకారం కావాలన్నా తాను ముందుంటానని చెప్పారు. సమస్యలు కూడ తన దృష్టికి తేవాలని కోరారు. కార్యకర్తలను ఆదుకొనేందుకు అధిష్టానంతో చర్చిస్తానని చెప్పారు. టిడిపి పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపుకు కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు. కాటా రామయ్యను పరామర్శించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, ఎద్దుల శేషారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, పాపిరెడ్డి, వీరభద్ర డక్కా రమేష్, మైనార్టీ జిల్లా కార్యదర్శి పూల అల్లాబక్షు, గోగుల మల్లికార్జున, గొగుల మారుతి నజీర్ రామాంజనేయులు ఈశ్వరయ్యతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సోంపేటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం



సోంపేట మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమనికి గురువారం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం ఆయన కార్యాలయంలో పూజలు నిర్వహించి, ప్రారంభించారు. ఎంపీతోపాటు ఇచ్ఛాపురం శాసనసభ్యులు శ్రీ బెందాల అశోక్ బాబు, పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## తిరుమలపురంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

ఉదయగిరి మండలం తిరుమలపురం పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో నూరికినూరు శాతం టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అంటూ, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, ముఖ్యమంత్రి జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, పేద మధ్య తరగతి ప్రజలకు భద్రత విషయంలో దృష్టి పెట్టకపోవడం జగన్ చేసిన తప్పులుగా ప్రచారం నిర్వహించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1935



జస్టిస్ జిటీ నానావతి జయంతి. సుప్రీంకోర్టు జడ్జిగా పనిచేశారు. పదవీ విరమణ తర్వాత, సిక్కు వ్యతిరేక అల్లర్లు, గోద్రా అల్లర్లపై విచారించే రెండు కమీషన్లకు నాయకత్వం వహించారు.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



పార్టీ పటిష్టం...

1985 ఎన్నికల్లో టికెట్ ఇచ్చినా పోటీ చేయకుండా గండిపేట పార్టీ కార్యాలయం నుండి పార్టీ నిర్మాణం మరియు శిక్షణా శిబిరాలు నిర్వహించి పార్టీ పటిష్టతకు కృషి చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

శుక్రవారం, 17 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



అనితర సాధ్యం

తెలుగు చలనచిత్ర చరిత్రలో అత్యంత నిడివి కలిగి అతి తక్కువ రోజులలో చిత్రీకరణ పూర్తి చేసుకున్న చిత్రం అన్న ఎన్.టి.ఆర్. నటించి, నిర్మించి దర్శకత్వం వహించిన "దానవీరశూరకర్ణ" గం.3-46 ని.ల సినిమాని కేవలం 43 రోజులలో చిత్రీకరించడం జరిగింది. ఇది అనితర సాధ్యం.

– టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## జగన్ కు పేర్లు మార్చే శాడిజం ఎందుకో?

సీఎం జగన్‌కు రాష్ట్రంలో యూనివర్శిటీల, పథకాలు పేర్ల మార్చే శాడిజం ఏమిటో అర్థం కావడం లేదు. దేనికి ఇతరుల పేర్లు ఉండకూడదని పగబట్టినట్టు వ్యవహరించడంలో. వీటి అంతర్యం ఏమిటో కూడా అంతుపట్టదు. మొన్నటికి మొన్న రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయం పేరులో డాక్టర్ ఎన్టీఆర్ తీసేసి వైఎస్సార్ అని మార్చి తలంటించుకున్నారు. ఈ పేరు మార్చినప్పుడు అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. రాజశేఖర్ రెడ్డి కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. కానీ సంస్థల పేర్లు మార్చడం వంటి పనులు చేయలేదు. కులాలకు, మతాలకు అతీతంగా అన్ని వర్గాలలో ఎన్టీఆర్ అంటే లేని గౌరవం ఉంది. ఇప్పుడు విజయవాడ నగర వాసులకే కాదు ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో అందరికీ సుపరిచితమైన పేరు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం. దీనిపై జగన్ ఎందుకు పగబట్టారో తెలియదు. దానిపైన రాజకీయం అంటే అర్థం కాని పరిస్థితి. ఈ కళామందిరం పేరులోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును తొలగించి కళాక్షేత్రం అని మార్చి మరో వివాదానికి తెర తీశారు. దాత తుమ్మలపల్లి, మహాకవి క్షేత్రయ్యల ఔన్నత్యాన్ని కించపరచడం తప్ప మరేది కాదు. జగన్ సర్కారు తీరుపై సాహితీ ప్రియులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై గట్టి డిమాండ్ చేయడంతో కార్పొరేషన్ దీనిపైన వివరణ కూడా ఇచ్చింది. కళాక్షేత్రం ఒక రూపం దాల్చడంలోని విశాల హృదయాన్ని, దానిలోని దాతృత్వాన్ని గురించి జగన్‌కు తెలుసో, లేదో అర్థం కాదు. ఇప్పుడు కళా క్షేత్రం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు ప్రస్తుతం ప్రదేశంలో ఒకప్పుడు హరికథలు, నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా ఉండేది. అప్పుడు హాలు నిర్మించాలన్న ఆలోచన పెద్దలకు వచ్చింది. ఈ ఆలోచనకు కార్యరూపం ఇస్తూ అప్పట్లో నగరంలో పేరుపొందిన ఫిజిషియన్, సర్జన్ డాక్టర్ తుమ్మలపల్లి హరి నారాయణ హాలు నిర్మాణానికి 1944లో విజయవాడ మున్సిపల్ మున్సిపాలిటీ పేరిట రూ.40 డిపాజిట్ చేశారు. డిపాజిట్ పై మాత్రం పై వచ్చిన సొమ్ముతో 30 ఏళ్ల తర్వాత హరి నారాయణ కలను సాకారం చేస్తూ టౌన్ హాల్ నిర్మాణం పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ సీఎం మర్రి చెన్నారెడ్డి దాన్ని ప్రారంభించారు. నాటి నుంచి ఇది తుమ్మలపల్లి కళాక్షేత్రంగా వాడుకలోకి వచ్చింది. 2014లో రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు ప్రభుత్వం సుమారు రూ.50 కోట్లతో తుమ్మలపల్లి కళాక్షేత్రాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా సీటింగ్ కెపాసిటీ పెంచారు. ఆవరణలో ఫౌంటెన్లు ఏర్పాటు చేసి మరిన్ని సొబగులు అద్దారు. రాష్ట్రంలో ఏ సంస్థకు ఇతర పేర్లు ఉండడాన్ని సహించలేకపోతున్న జగన్ సర్కార్ కక్షకట్టినట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమర్థనీయంగా లేదని చెప్పాలి. జగన్ తన రాజకీయంలో ఇలాంటి వాటిని ఒక మైండ్ గేమ్‌గా వాడుకుంటున్నారని అనుకోవాల్సి వస్తుంది.

## మానవవనరులకు 'నైపుణ్యం' సొబగులు అద్దిన చంద్రబాబు




శ్రీనివాస ప్రసాద్

దేశ అభివృద్ధిలో మానవవనరుల పాత్ర ఎంతో వుంటుంది. మానవనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవటం అనేది నాయకుని సామర్థ్యాన్ని బట్టీ వుంటుంది. అందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చక్కని ఉదాహరణ. నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అభివృద్ధి చేయటం ద్వారా ఎంతటి అద్భుత ఫలితాలు సాధించవచ్చో చంద్రబాబు ఆచరణాత్మకంగా చూపించారు. చంద్రబాబు పాలనాకాలమంతా మానవవనరుల అభివృద్ధికి స్వర్ణయుగంగా నిలిచింది. మానవవనరుల అభివృద్ధికి, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేదు. కావలసిందల్లా నాయకునిలో చిత్తశుద్ధి, స్పష్టమైన విజన్. ఆ రెండూ చంద్రబాబులో పుష్కలంగా వున్నాయి. ప్రపంచంలోనే అత్యధికంగా పనిచేసే వయసులో వున్న యువత దేశంలోనే ఎక్కువగా వున్నారు. అయినప్పటికి ఆశించిన రీతిలో అభివృద్ధి చెందలేకపోవటానికి గల కారణాలపై చంద్రబాబు అధ్యయనం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలలో సాధారణ పట్టభద్రుల కంటే, సాంకేతిక పట్టభద్రుల శాతం చాలా ఎక్కువగా వుండటాన్ని చంద్రబాబు గుర్తించారు. దీంతో విద్యావంతులలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచే దిశగా ఆలోచన చేశారు. ఆ క్రమంలోనే చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో సాంకేతిక విద్యను బోధించే ఇంజినీరింగ్ కళాశాలలను ఇబ్బడిముబ్బడిగా పెంచారు. ఒకప్పుడు ఇంజినీరింగ్‌తో పాటు ఇతర టెక్నికల్ విద్యలో డిప్లొమా కోర్సు చదవాలన్నా పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్తితి వుండేది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మండల స్థాయిలో ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటై, సాంకేతిక విద్య గ్రామీణ విద్యార్థుల ముంగిటకు వచ్చింది. ఫలితంగా సాంకేతిక విద్యా అభ్యసించాలనుకునే విద్యార్థులు ఇతర రాష్ట్రాల నుంచి ఏపి వైపు రాసాగారు. అతి తక్కువ సమయంలోనే ప్రతి ఏటా వేల సంఖ్యలో ఇంజినీరింగ్ పట్టభద్రులను అందించే స్థితికి ఏపీ చేరుకుంది. అదేసమయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను తెలుగు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్, ఐఎస్‌బి, ఐఐఐటీ, ఐసిఐసిఐ నాలెడ్జ్ బ్యాంకు, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంస్ట్రక్షన్, నిఫ్ట్ వంటి అంతర్జాతీయ ప్రమాణాలున్న సంస్థలను చంద్రబాబు హయాంలో ఏర్పాటు చేశారు. విద్యను కేవలం అందుబాటులోకి తీసుకురావటమే గాక, పేద, మధ్యతరగతి విద్యార్థులు వాటిలో చేరేందుకు అనువైన వాతావరణం కల్పించారు. ఆయా సంస్థలలో చేరే విద్యార్థులకు స్కాలర్షిప్‌లు ఇవ్వటం ద్వారా వారికి ప్రోత్సహించారు. అల్పాదాయ వర్గాలకు సైతం వారి పిల్లలను ఇంజినీరింగ్ చదివించెందుకు ఆస్కారం ఏర్పడింది. కళాశాలలో ప్రమాణాలను గుర్తించి ఎన్ ఏసి గుర్తింపు ఇచ్చింది. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి వచ్చింది. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలున్న మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈ విధమైనా చర్యల ఫలితంగా బిట్స్ పిలానీ వంటి సంస్థలలో తెలుగువిద్యార్థులకే అత్యధిక సంఖ్యలో సీట్లు లభించసాగాయి. ఎన్నో దేశాలలో ఐటి రంగంలో తెలుగు విద్యార్థులు ఉన్నతస్థాయిలో వున్నారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



నమ్మి ఓటేసినందుకు వైసిపి ప్రభుత్వం పన్నుల రూపంలో నడ్డి విరుస్తుంది. ఇంటింటికి ఇదేమి ఖర్మ తిరుగుతుంటే ప్రజలు ఓటు వేసి తప్పు చేసామని చేసిన తప్పుని చెప్పుకుంటున్నారు.

- తంగిరాల సౌమ్య, మాజీ ఎమ్మెల్యే

## తాడేపల్లి క్రైం హబ్ గా మారిపోయింది: వర్ల రామయ్య



తాడేపల్లి క్రైం హబ్‌గా మారిపోయిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. తాడేపల్లి దివ్యాంగురాలు ఎస్తేర్ రాణి హత్యపై నేషనల్ ఎస్సీ కమీషన్‌లో వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. తాడేపల్లిలో సిఎం నివాసం, డీజీపీ ఆఫీసులు ఉన్నప్పటికీ మహిళలకు రక్షణ కరువయ్యిందన్నారు. డ్రగ్స్ తో ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతున్న పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోలీసుల ఉదాసిన వైఖరితో తాడేపల్లిలో గతంలో అనేక దారుణమైన సంఘటనలు జరిగాయన్నారు. భాధితురాలి తల్లి నిందితుడి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంతలోనే రాజు దివ్యాంగురాలిపై దాడిచేసి తలపై కత్తితో నరికాడని. హాస్పిటల్ కు తీసుకెళ్లే క్రమంలో దివ్యాంగురాలు మృతిచెందిందన్నారు. నిందితుడు రాజు నేరచరిత్ర ఉన్నవాడని. పోలీసుల ఉదాసీన వైఖరే దివ్యాంగురాలి హత్యకు కారణమన్నారు. నిందితుడు రాజు డ్రగ్స్‌కు బానిసైనట్లు తెలుస్తోందన్నారు. డ్రగ్స్ దందాపై అనేక మార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దివ్యాంగురాలిని అత్యంత దారుణంగా హతమార్చిన రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ ప్రభుత్వం డ్రగ్స్ నిషేదం పై చర్యలు తీసుకునేలా కమీషన్ ఆదేశించాలని కోరారు. డ్రగ్స్ ప్రభావంతో మహిళలపై జరిగిన నేరాలపై సమగ్ర విచారణ చేయించాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను ఖూనీ చేస్తూ తప్పుడు మార్గంలో నడుస్తున్న పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భాధితురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎపికి సిఎం జగన్మోహన్ రెడ్డా... సజ్జల రామకృష్ణారెడ్డా

### చింతకాయల అయ్యన్న పాత్రుడు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ లేకా సజ్జల అనే అనుమానం కలుగుతుందని టిడిపి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.
సీఎం జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జగన్ డైరెక్షన్‌లోనే వైఎస్ వివేకా హత్య జరిగిందని ఆరోపించారు. బాబాయిని చంపడానికి ఎంపీ టిక్కెట్ కారణమని పేర్కొన్నారు. ఈ కేసులో విజయసాయిరెడ్డిని కూడా సీబీఐ విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. తన తప్పులు బయటపడుతుంటే సీఎం జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. కోడికత్తి కేసు నాలుగేళ్లు అయినా ఎందుకు విచారణ సాగుతోందని ప్రశ్నించారు. ఏపీ రాజధాని విషయంలో ముఖ్యమంత్రి తుగ్లక్ నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. అసలు ఏపీకి సీఎం జగన్‌రెడ్డా..? సజ్జల రామకృష్ణారెడ్డా? అని అయ్యన్న పాత్రుడు ప్రశ్నించారు.
వివేకానంద రెడ్డి హత్యను జగన్ ఆనాడు చంద్రబాబుకు ఆపాదించారని, అవినీతి పత్రికలో విషం కక్కారని అయ్యన్న పాత్రుడు దుయ్యబట్టారు. జగన్ అధికారంలోకి వచ్చాక హత్య కేసు మాఫీ చేయాలని చూశారని.. ఇప్పుడు సీబీఐ విచారణలో వాస్తవాలు బయటకి వస్తున్నాయన్నారు. రక్తపు మడుగులో ఉంటే విజయసాయి రెడ్డి గుండె పోటు అని ఎలా చెప్పారని ప్రశ్నించారు.
వివేకానంద రెడ్డి కుమార్తె సునీత ఒంటరి పోరాటం చేస్తున్నారని, ఆమెను చూస్తే ప్రజలు కూడా న్యాయం జరగాలని కోరుతున్నారని అయ్యన్న అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం కేసును ఎలా తారుమారు చేద్దామా అని చూస్తున్నారని విమర్శించారు. రాజధాని విషయంలో గందరగోళంగా ప్రకటనలు చేస్తున్నారని, విశాఖ రాజధానిగా ఏ చట్టం ప్రకారం పెడతారని ప్రశ్నించారు. మాయలు, మోసాలు చేయడానికీ సిగ్గు అనిపించడం లేదా? ఇప్పటికైనా అబద్దాలు ప్రచారంతో మాయలు చేయడం మానుకోవాలని సూచించారు.
జగన్ ఏపీని సర్వ నాశనం చేసి... దేశం మొత్తం రాష్ట్రం పరువు తీశారని అయ్యన్న పాత్రుడు అన్నారు. విజయసాయి రెడ్డి రూ. 40 వేల కోట్లు దోచుకుని నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన ప్రజలు ఆలోచించాలని, జగన్‌కు బుద్ధి చెప్పకపోతే మీ పిల్లలకు భవిష్యత్తు ఉండదని అన్నారు. ప్రజలను పిచ్చోళ్లను చేసి ఆడిద్దామనుకుంటే అన్ని వేళలా కుదరదన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారని అయ్యన్న ప్రశ్నించారు.
కొబ్బరికాయ కొట్టడానికి వంగలేని సీఎం... చంద్రబాబును ముసలోడు అంటారా? అంటూ ఎద్దేవా చేశారు. మంత్రి రోజా లాంటివాళ్ల మీద మాట్లాడి తమ విలువ తగ్గించుకోమని అన్నారు. వాళ్లంతా సంస్కారం లేని మనుషులని.. అలాంటి వాళ్లపై తాము స్పందించమని అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు.

## రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసిన జగన్: దొమ్మలపాటి రమేష్



జగన్ మూమ్మాటికి రాయలసీమ ద్రోహి అని టిడిపి నేత దొమ్మలపాటి రమేష్ అన్నారు.
ఆనాడు మీ నాన్నగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రైల్వే లైన్‌ని శంకుస్థాపన చేశారని. వైయస్సార్ ఆశయాలను నెరవేర్చని అధికారంలోకి వచ్చిన నువ్వు ఈరోజు మీ నాన్నగారు శంకుస్థాపన చేసిన కడప (వయా) మదనపల్లి బెంగళూరు రైల్వేలైన్‌ని ఇప్పుడు ఇలా కాకుండా కడప ముదిగుబ్బ మీదుగా బెంగళూరుకి రైల్వే లైను మళ్లిస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం అలాగే రాయలసీమకి తాగడానికి నీరు అందించే హంద్రీనీవా 80 శాతం పనులైన కాలువలను 20 శాతం పనులు తక్షణమే మొదలుపెట్టి వెనుకబడిన చిత్తూరు జిల్లా ప్రజలకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెదేపా ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సుబ్బయ్య మర్డర్ కేసు సిబిఐతో విచారణ జరిపించాలి: జివి ప్రవీణ్ రెడ్డి



సుబ్బయ్య మర్డర్ కేసు సిబిఐతో విచారణ జరిపించాలని టిడిపి ప్రొద్దుటూరు ఇన్‌చార్జీ జివి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సీబీఐ విచారణ చేయాలని కోరడం లో అనేక విషయాలు మర్చి పోయారన్నారు. గతంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నందం సుబ్బయ్య హత్య కేసులోతమ ప్రమేయం లేదని విచారణ చేయమని సీబీఐని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. గతంలో పార్టీ తరపున, నందం సుబ్బయ్య భార్య కూడా సీబీఐతో విచారణ జరపాలని కోరి ఉన్నారు. సుబ్బయ్య మర్డర్ కేసును సీబీఐ విచారణ చేయాలని ఆయన భార్య నందం అపరాజిత హైకోర్టులో పిటిషన్ వేసి ఉంది. అందులో నీవు నీ బావమరిది ప్రతివాదులు. నీవే రాష్ట్ర హైకోర్టుకు సీబీఐ విచారణ కోరితే సరిపోతుంది కదా!
నందం సుబ్బయ్య మర్డర్ కేసు సిబిఐతో విచారణ జరిపించి నీపై నీ కుటుంబ సభ్యులపై ఉన్న ఆరోపణలను తొలగించుకోవచ్చుకదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తరపున సీబీఐకి లేఖ పంపి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. సిఎం ఆర్ ఎఫ్ నిధుల చెక్కుల అక్రమాల్లో నీ అనుచరుడు చెన్నా వ్యవహారం పై విచారణ కోరుతూ లేఖ ఇవ్వాలన్నారు. సమాంతర ప్రభుత్వం నడుపుతూ స్వంత నిధులు పంపిణీ చేసే నువ్వు దీనిపై ఎందుకు విచారణ సీబీఐ నీ కోరలేదు... ప్రభుత్వం తరపున, తన తరపున హై కోర్టు ను కోరాలన్నారు.

## మహిళలను అగౌరవ పరుస్తున్న రోజా: సుచిత్ర



మంత్రి రోజా మాట్లాడే మాటలు, చేస్తున్న చేష్టలు మహిళా సమాజం తలదించుకునే విధంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి అయిన అంతమాత్రాన నోటికి ఎంత మాట వస్తే అంత మాట మాట్లాడితే తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళలు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రోజా చీర సారే పంపిస్తామంటే మా యువ నాయకుడు లోకేష్ స్వాగతించి అవి మా తెలుగు మహిళల అక్క చెల్లెమ్మలకు ఇచ్చి వారి ఆశీర్వచనాలు తీసుకుంటానని సగౌరవంగా చెప్పాడని, అది మా నాయకుడికి వుండే సభ్యత, సంస్కారం అన్నారు. నగరిలో ఉన్న మా తెలుగు మహిళలు నీకు సారే చీర తీసుకు వస్తే ఇంట్లో నుంచి ఎందుకు పారిపోయావని ప్రశ్నించారు. రోజా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే చర్యకు ప్రతి చర్య తప్పదని హెచ్చరించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన మా తెలుగు మహిళలను బే షరతుగా విడుదల చేయాలి, మంత్రి రోజా తెలుగు మహిళలు ఇచ్చే చీరే సారేలను తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రజలపై భారాల మోపటమే ప్రభుత్వ లక్ష్యం

పేద ప్రజలపై భారాలు మోపటమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందని మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం తుళ్లూరు మండలంలోని మందడంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మందడం గ్రామానికి చెందిన జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి వాకిచర్ల వీరాంజనేయులు, మండల టిడిపి అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



సీఆర్‌పీసీ చట్టాలలో సమూల మార్పులు తీసుకురానున్నారు. రానున్న రోజుల్లో ఫోరెన్సిక్, ఎవిడెన్స్ చట్టాల్లో చాలా మార్పులు రానున్నాయి. మాదక ద్రవ్యాల వ్యాపారులపై కఠినమైన శిక్షలు విధించబడతాయి

- అమిత్ షా , కేంద్ర హోంశాఖ మంత్రి

# సీడబ్ల్యూసీకి దూరం .. పోటీ చేయను : శశిథరూర్



కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడిన తాను సీడబ్ల్యూసీ పదవికి పోటీపడడం సమంజసంకాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశి థరూర్ వ్యాఖ్యా నించారు. సీడబ్ల్యూసీలో పదవుల కోసం కొత్తవారు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఛత్తీస్గఢ్లోని రాయ్పూర్లో జరగనున్న కాంగ్రెస్ ప్లీనరీ సెషన్పై పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో థరూర్ మాట్లాడుతూ, రాష్ట్రపతి ఎన్నికలు, భారత్ జోడో యాత్ర తర్వాత జరుగుతున్నందున ఈ సమావేశం పార్టీ చరిత్రలో "ఇన్ఫ్లెక్షన్ పాయింట్" అని అన్నారు. తిరువనంతపురం నుంచి లోక్సభ ఎంపీగా ఉన్న ఆయన మాట్లాడుతూ, పార్టీ సభ్యులకు "మేము సాధించన అంశాలు, భవిష్యత్తులో సవాళ్ల పరంగా పార్టీ ఎదుర్కొనే వాటిపై దృష్టి పెట్టడానికి ప్లీనరీ అవకాశం కల్పిస్తుందని అన్నారు. పార్టీ ప్లీనరీ సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) కోసం ఎన్నికలు నిర్వహించడం పార్టీకి అవసరమా అని అడిగిన ప్రశ్నకు థరూర్, "ఎన్నికలు ఆరోగ్యకరమని నేను సూచించాను. ఒక ఎన్నికల్లో నేనే పాల్గొన్నాను, ఓడిపోయాను. పార్టీ నాయకత్వానికి ఏమి చేయాలో చెప్పడం నా పనని అనుకోను. వారు తగిన తీర్పునిచ్చే చర్యలు తీసుకోనివ్వండి." అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)లో మెజారిటీ అభిప్రాయమే కొనసాగుతుంటుందని ఆయన నొక్కి చెప్పారు. "మెజారిటీ డెలిగేట్లు ఎన్నికలను కోరుకుంటే ఎన్నికలు నిర్వహిస్తారని అన్నారు. డబ్ల్యుసి ఎన్నికల డిమాండ్ నుండి తాను కొంచెం వెనక్కి తగ్గుతున్నాను" అని థరూర్ అన్నారు. థరూర్ చాలా సరళంగా తన సొంత అభిప్రాయం చెప్పారు. పార్టీని బలోపేతం చేయడంలో ఎన్నికలు చాలా దోహద పడతాయని, పార్టీ అధ్యక్ష ఎన్నికల సమయంలో తాను ప్రదర్శించిన సూత్రం ఇదేనని ఆయన చెప్పారు. అయితే, పార్టీలోని మెజారిటీ వేరే విధంగా ఇష్టపడితే, మెజారిటీ కోరికల కోసం తన కోరికలు, ప్రాధాన్యతలను ప్రత్యామ్నాయం చేయడం తన ఉద్దేశం కాదని ఆయన అన్నారు.

## హత్యకు మరణదండనే జవాబు : హతుడి తండ్రి

తమిళనాడులో సైనికుడిని కొట్టి చంపిన తొమ్మిది మంది దుండగులకు ఉరిశిక్ష విధించాలని థిత కుటుంబం డిమాండ్ చేసింది. తమను ముఖ్యమంత్రి వచ్చి కలవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి, డీఎంకే కౌన్సిలర్ సహా తొమ్మిది మందిని అరెస్టు చేసినప్పటికీ, పరిహారం ప్రకటించలేదు. అధికార డీఎంకేకు చెందిన నాయకులెవరూ కుటుంబాన్ని కలవలేదు. "నా కొడుక్కి 28 ఏళ్లు, ఇద్దరు పిల్లలున్నారు, వారి భవిష్యత్తు ఏమిటి? హత్యకు బాధ్యులైన వాంరతా చనిపోవాలి. ఎవరినీ విడుదల చేయకూడదు. వారికి మరణశిక్ష విధించాలి" అని హతుడు తండ్రి మాదయ్య అన్నారు. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో ఫిబ్రవరి 8న పబ్లిక్ ట్యాంక్ వద్ద బట్టలు ఉతకడంపై 29 ఏళ్ల ప్రభు ఎమ్ డీఎంకే కౌన్సిలర్‌తో వాగ్వాదానికి దిగాడు. విషయం తీవ్రస్థాయికి చేరడంతో కౌన్సిలర్ చిన్నస్వామి, అతని కుమారులు, బంధువులు, అతని అనుచరులు ఇనుప రాడ్లు, కొడవళ్లు, పదునైన ఆయుధాలతో దాడి చేశారు. ప్రభుని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన ప్రభాకర్ తన సోదరుడి అంత్యక్రియల కోసం మాత్రమే ఆసుపత్రి నుంచి విడుదలయ్యాడు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వచ్చి తనను కలవాలని కోరుకుంటున్నానని ప్రభు భార్య పునీత ప్రభు చెప్పారు. డీఎంకే కౌన్సిలర్ చిన్నస్వామి కుమారుడు తన భర్తను ఇంటి బయటికి ఈడ్చుకెళ్లి నేలపై పడేసి గొంతు కోశాడని బాధితులు చెప్పారు. ఫిబ్రవరి 9న ఆరుగురిని అరెస్టు చేశారు. నిన్న డిఎంకె కౌన్సిలర్ సహా మరో ముగ్గురిని అరెస్టు చేశారు.

## రామసేతుపై విచారణకు సుప్రీం అంగీకారం

రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ రాజ్యసభ మాజీ శాసనసభ్యుడు సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని విచారించేందుకు సుప్రీంకోర్టు గురువారం అంగీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రకటించింది. ఈ అంశంపై ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, అందువల్ల పిల్‌ను ఇప్పుడు విచారణకు జాబితా చేయవలసి ఉందని అన్నారు. రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గతనెల 19న సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని కోర్టు కేంద్రాన్ని కోరింది.

## త్రిపురలో 77 శాతం పోలింగ్

త్రిపురలో లెఫ్ట్-కాంగ్రెస్ కూటమి, టిప్ర మోతాతో అధికార బీజేపీ తలపడిన హై-వోల్టేజ్ అసెంబ్లీ ఎన్నికలు గురువారం జరిగాయి. కట్టుదిట్టమైన భద్రతతో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ 3,337 పోలింగ్ స్టేషన్‌లలో సాయంత్రం 4 గంటలకు ముగిసింది, వీటిలో 1,100 సున్నితమైనవి. 28 క్లిష్టమైనవిగా గుర్తించారు. మార్చి 2న ఓట్ల లెక్కింపు జరగనుంది. సాయంత్రం 5 గంటల వరకు 76.68 శాతం పోలింగ్ నమోదైంది. బీజేపీ-ఐపిఎఫ్‌టి కలయికతో పాటు, సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి, ఈశాన్య రాష్ట్ర మాజీ రాజకుటుంబానికి చెందిన తిప్రా మోతా ఏర్పాటు చేసిన ప్రాంతీయ పార్టీ పోటీలో ఉన్నాయి.

# పీఎం అభ్యర్థిగా నన్ను ప్రచారం చేయొద్దు : నితీష్ కుమార్

2024 ఎన్నికల్లో తనను ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయొద్దని పార్టీ కార్యకర్తలకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కోరారు. ప్రధాని కావాలనే కోరిక తనకు లేదని, తన కోసం నినాదాలు చేయవద్దని పార్టీ సభ్యులకు చెబుతూనే ఉన్నానని నితీష్ కుమార్ అన్నారు. సమాధాన్ యాత్రలో భాగంగా భోజ్‌పూర్ జిల్లాలోని పలు బ్లాక్‌లలో ఆయన పర్యటించారు. మహాఘటబంధన్ నేతలు నినాదాలు చేయడంతో 2024లో ప్రధాని కావాలనుకుంటున్నారా అని అడిగిన ప్రశ్నకు అలా చేయవద్దని నేను వారికి చెబుతూనే ఉన్నానని చెప్పారు. అంతకుముందు, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కుమార్ ప్రధాని కావాలనే కోరికను తోసిపుచ్చారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం విపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడంపై అనుభవజ్ఞుడైన నాయకుడు దృష్టి పెట్టారని అన్నారు. "ఆయన (సీఎం నితీష్ కుమార్) సీఎం, ఆయన మార్గదర్శకత్వంలో పని చేస్తున్నాం. ప్రస్తుతం ఆయనకు ఉన్న ఏకైక ఎజెండా ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదు'ని డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ అన్నారు.

# 'ఆది మహోత్సవ్'ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



గురువారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో 'ఆది మహోత్సవ్' జాతీయ గిరిజన ఉత్సవాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆదివాసీల అభివృద్ధికి తానెంతో ప్రాధాన్యమిస్తానని మోదీ అన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందు ఒక సంస్థలో ఉద్యోగినని, అప్పట్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో గల ఆదివాసీల వద్దకు వెళ్లేవాడినని, తాను దేశంలోని ప్రతి మూలలో ఉన్న ఆదివాసీ సంఘాలు, కుటుంబాలతో వారాలపాటు గడిపానని చెప్పారు. తాను ఆదివాసీల సంప్రదాయాలను చూశానని, వాటితో మమేకమయ్యానని ప్రధాని చెప్పారు. వాటి నుండి చాలా నేర్చుకున్నానని ఆయన అన్నారు.

ఏదైనా అద్భుతం జరిగి భూతాపంలో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్ వద్ద ఆపగలిగినా సముద్ర మట్టాలు గణనీయంగా పెరుగుతాయి. భూతాపాన్ని 1.5 డిగ్రీలకు పరిమితం చేస్తే ఏదో ఒక విధంగా మనుగడ సాగించగలం - ఆంటోనియో గుటెరస్



# ప్రజల నెత్తిన పెట్రో బాంబు

## పాక్‌లో మినీ బడ్జెట్ భారం



ఇస్లామాబాద్: కీలకమైన రుణాన్ని అన్‌లాక్ చేసినందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో ఫెడరల్ ప్రభుత్వం బుధవారం అర్ధరాత్రి పెట్రోల్, గ్యాస్ ధరలను చారిత్రాత్మక గరిష్ట స్థాయికి పెంచింది. పెట్రోలియం విభాగం నుంచి సలహాను తీసుకున్న తర్వాత ఆయిల్ అండ్ గ్యాస్ రెగ్యులేటరీ అథారిటీ (ఓజీఆర్‌ఏ), నార్తర్న్ గ్యాస్ పైప్‌లైన్స్ లిమిటెడ్ (ఎన్‌జీపీఎల్), సదరన్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌యూఎల్ ) గ్యాస్ వినియోగదారుల వర్గాల కోసం గ్యాస్ అమ్మకపు ధరలను 16 నుంచి 113 శాతం పెంచింది. ఓజీఆర్‌ఏ ప్రకారం, ఇంధన మంత్రిత్వ శాఖ (పెట్రోలియం విభాగం) బుధవారం గ్యాస్ అమ్మకపు ధరకు సంబంధించి ఫెడరల్ క్యాబినెట్ ఆమోదించిన ఆర్థిక సమన్వయ కమిటీ నిర్ణయాన్ని 2023 జనవరి ఒకటి నుంచి అమలులోకి తెచ్చింది. ఓజీఆర్‌ఏ సలహా తర్వాత సహజ వాయువు రిటైల్ వినియోగదారులకు వ్యతిరేకంగా విక్రయ ధరలను తెలియజేశారు. పేర్కొన్న నోటిఫికేషన్ ఓజీఆర్‌ఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. 100 క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఉపయోగించే దేశీయ కేటగిరీ గ్యాస్ వినియోగదారులు గ్యాస్ ధరలో 16.6% పెరుగుదల ఎదుర్కొంటారు. ఎందుకంటే అలాంటి గ్యాస్ వినియోగదారుల కోసం గ్యాస్ కొత్త ధర మిలియన్ బ్రిటిష్ థర్మల్ యూనిట్‌కు రూ. 350గా నిర్ణయించారు. అదేవిధంగా 200 క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఉపయోగించే గృహ వినియోగదారుల గ్యాస్ ధర 32% పెరిగింది. గృహ వినియోగదారులకు గ్యాస్ ధర రూ. 730 ఎంఎంబీటీయుగా నిర్ణయించారు.

అదేవిధంగా 300 క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను వినియోగించే గృహ వినియోగదారులకు గ్యాస్ ధర 69 శాతం పెరిగింది. వీరికి గ్యాస్ ధర రూ. 1250/ఎంఎంబీటీయుగా ఉంటుంది. గతంలో వారు రూ. 738 చెల్లిస్తున్నారు. గ్యాస్ మీటర్లు, 400 క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఉపయోగించే గ్యాస్ వినియోగదారులకు, గ్యాస్ ధర 99 శాతంగా ఉంది. 400 క్యూబిక్ మీటర్ల కంటే ఎక్కువ గ్యాస్ వాడే గ్యాస్ వినియోగదారులు, గ్యాస్ ధర 124 శాతం పెరిగింది. వాణిజ్య గ్యాస్ వినియోగదారుల గ్యాస్ ధర 28.6 శాతం పెరిగింది.

ఈ కొత్త భారీ గ్యాస్ ధరల పెంపు 2023 జనవరి 1 నుంచి జూన్ 30 వరకు వర్తిస్తాయని పేర్కొన్నారు.

భారీ గ్యాస్ ధర పెంపు కారణంగా ఆరు నెలల్లో రూ. 310 బిలియన్ డాలర్లు వస్తాయని అంచనా.

## ముందుగానే వైదొలగనున్న ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు

వాషింగ్టన్: గ్లోబల్ వార్మింగ్‌పై శాస్త్రీయ ఏకాభిప్రాయాన్ని అంగీకరించాలా వద్దా అని మీమాంస నుంచి బయటపడడంలో తలెత్తిన వివాదం పరిష్కారం కాకముందే తాను ప్రపంచ బ్యాంక్ అధ్యక్షపీఠం నుంచి వైదొలగుతున్నట్లు డేవిడ్ మాల్పాస్ ప్రకటించారు. ఆయన్ని ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడిగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియమించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అంటే జూన్ 30న తాను బాధ్యతల నుంచి తప్పుకుంటున్నానని ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ తెలిపారు. ఆయన పదవీకాలం 2024 ఏప్రిల్ వరకు ఉంది. అంటే దాదాపు 14 నెలల ముందే ఆయన రాజీనామా చేయనున్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు సంవత్సరానికి బిలియన్ డాలర్ల నిధులు అందించే బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకు ఇది. తాను ప్రపంచబ్యాంక్ అధ్యక్ష పదవి నుంచి జూన్ 30న వైదొలగుతానని అమెరికా ఆర్థికమంత్రి జానెట్ యెల్లెన్‌కు మాల్పాస్ మంగళవారం తెలిపారని తెలిసింది.

## నిక్కీ హేలీకి పక్కా అర్హతలు: అమెరికన్ భారతీయులు



చార్లెస్టన్ (సౌత్ కరోలినా): వైట్ హౌస్ బిడ్‌ను ప్రారంభించిన రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీకి అమెరికా తదుపరి అధ్యక్షురాలు కావడానికి అన్నివిధాల అర్హతలున్నాయని అమెరికాలోని భారతీయులు విశ్వసిస్తున్నారు. ఆమెకు మంచి నాయకత్వ లక్షణాలున్నాయని వారంటున్నారు.

51 ఏళ్ల హేలీ బుధవారం తన 2024 ప్రెసిడెన్షియల్ బిడ్‌ను అధికారికంగా ప్రారంభించారు. తన ఒకప్పటి బాస్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి 20వ శతాబ్దపు రాజకీయ నాయకులకు తనను తాను యువ, తాజా ప్రత్యామ్నాయంగా ఆమె పేర్కొన్నారు. నిక్కీ హేలీ సౌత్ కరోలినా గవర్నర్‌గా, ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా విదేశాంగ విధాన అనుభవం కలిగివున్నారని ఇండియాస్పోరా వ్యవస్థాపకుడు ఎంఆర్ రంగస్వామి పీటీఐకి చెప్పారు.

## సెంట్రల్ ఫిలిప్పీన్స్‌లో భూకంపం



మనీలా: టర్కీ, సిరియాల్లో మరణమృదంగం మోగించిన భూకంపం ఘటనలింకా మరుపునకు రాకముందే సెంట్రల్ ఫిలిప్పీన్స్‌లో గురువారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. ఇది రెక్టర్ స్కేల్‌పై 6.1గా నమోదైంది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2:00 గంటలకు (1800 జీఎంటీ) కొద్దిసేపటికే ఆర్కిపెలాజిక్ దేశం మధ్యలో ఉన్న మాస్బేట్ ఐలాండ్ ప్రావిన్స్‌లో భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం సమీప గ్రామానికి 11 కిలోమీటర్లు (7 మైళ్లు) దూరంలో ఉంది. ప్రాణనష్టం, ఆస్తినష్టం గురించి వివరాలు అందలేదు. "ఇది కొంచెం బలంగా ఉంది," మాస్బేట్ ప్రావిన్షియల్ పోలీస్ చీఫ్ రోలీ అల్బానా చెప్పారు. కొంతమంది నివాసితులు ఇళ్లు వదిలి పారిపోయారని ఉసన్ పోలీసు చీఫ్ కెప్టెన్ రెడెన్ టోలెడో తెలిపారు కానీ ఆ ప్రాంతంలో భవనాలు, ఇతర నిర్మాణాలు దెబ్బతిన్నట్లు కనిపించడం లేదని తెలిపారు.

## బైడెన్ ఆర్థిక బృందంలో రామమూర్తి యథాతథం

వాషింగ్టన్: వైట్‌హౌస్‌లో తన జాతీయ ఆర్థిక బృందాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పునర్నిర్మించారు, అయితే తాను అధ్యక్ష పదవి స్వీకరించిన మొదటి రోజు నుంచి తనతో ఉన్న భారతీయ అమెరికన్ సలహాదారు భరత్ రామమూర్తిని మాత్రం యథాతథంగా నియమించారు. లేల్ బ్రెయినార్డ్ ఇప్పుడు నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని, జారెడ్ బెర్న్‌స్టెయిన్ కౌన్సిల్ ఆఫ్ ఎకనామిక్ అడ్వైజర్స్ చైర్‌గా నామినేట్ అవుతున్నారని వైట్ హౌస్ తెలిపింది. రామమూర్తి నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్‌గా, స్ట్రాటజిక్ ఎకనామిక్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా కొనసాగుతారని, అధ్యక్షుడు ఆయనను తన కోర్ టీమ్‌లో భాగంగా ఉంచుకున్నారని వైట్ హౌస్ తెలిపింది.

## స్కాట్లాండ్ మంత్రి నికోలా స్టర్జన్ రాజీనామా నిర్ణయం

లండన్: స్కాట్లాండ్ మంత్రి, స్కాటిష్ నేషనల్ పార్టీ నాయకురాలు నికోలా స్టర్జన్ రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. స్కాటిష్ ప్రభుత్వ నాయకురాలుగా, స్కాటిష్ స్వాతంత్ర్యం కోసం శక్తిమంతమైన పోరాటం చేసిన వ్యక్తిగా ఆమె ఎంతో ప్రాధాన్యం పొందారు. మంత్రిపదవికి రాజీనామా చేయాలని ఆమె తీసుకున్న నిర్ణయం ఊహించనిది. తన నిర్ణయం స్వల్పకాలిక ప్రతిస్పందన కాదని, ఇదంతా విధిమాత్రమేనని ఆమె అన్నారు. పదవి నుంచి తప్పుకోవాలని తనెప్పటి నుంచో ఆలోచిస్తున్నానని ఆమె చెప్పారు. తన వారసుడు వచ్చేవరకు పదవిలో కొనసాగుతానని ఆమె పేర్కొన్నారు.

## బెయిల్ నిరాకరణతో చిక్కుల్లో ఇమ్రాన్

ఇస్లామాబాద్: ఎన్నికల సంఘం వెలుపల జరిగిన నిరసనలకు సంబంధించిన కేసు విచారణకు హాజరుకాకపోవడంతో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బెయిల్‌ను బుధవారం పాకిస్థాన్ ఉగ్రవాద వ్యతిరేక కోర్టు తిరస్కరించింది. దీంతో ఆయన్ని అరెస్టు ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఏడాది నిషేధిత నిధుల కేసులో ఖాన్‌ను పాకిస్థాన్ ఎన్నికల సంఘం (ఈసీపీ) అనర్హులుగా ప్రకటించడంతో ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఆ నిరసనలకు ఇమ్రానే కారణమంటూ దాఖలైన కేసే ఇది.

# సాంకేతికం

చైతన్యరథం
https://www.telugudesam.org/

వాట్సాప్‌లో పోల్ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఒక ప్రశ్నకు 12 వరకు ఆప్షన్లు ఇవ్వొచ్చు. ఒకే ఆప్షన్ రెండు సార్లు ఇస్తే మాత్రం తీసుకోదని, ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని వాట్సాప్ స్పష్టం చేసింది.



# డీఎన్డీ యాక్టివేట్ చేసుకున్నా డిస్టబ్ చేస్తున్నారా...?

మొబైల్ ఫోన్ వినియోగదారులు ఎదుర్కొనే కామన్ సమస్య స్పామ్‌కాల్స్. తెలిసిన వాళ్ల నుంచి వచ్చే కాల్స్ కంటే కస్టమర్ కేర్ నంబర్ల నుంచి వచ్చే ఫోన్లే ఎక్కువగా ఉంటాయి. వీటి బాధ తట్టుకోలేకనే డు నాట్ డిస్టబ్ సర్వీస్‌ను తీసుకొచ్చారు. కస్టమర్ కేర్ నంబర్ల నుంచి వచ్చే వేధింపులను తట్టుకోలేక చాలామంది డు నాట్ డిస్టబ్ యాక్టివేట్ చేసుకున్నారు. అలా డీఎన్‌డీ సర్వీస్ యాక్టివేట్ చేసుకున్నా కూడా పెద్ద లాభమేమీ లేదట. డీఎన్‌డీ యాక్టివేట్ చేసుకున్న తర్వాత కూడా అవాంఛిత కాల్స్ వస్తూనే ఉన్నాయని తాజా సర్వేలో వెల్లడైంది. డీఎన్‌డీ యాక్టివేట్ చేసుకున్న తర్వాత కూడా 92 శాతం మందికి రోజులో కనీసం ఒక్కసారైనా కస్టమర్ కేర్ నుంచి కాల్స్ వస్తున్నాయని ఈ సర్వేలో వెల్లడైంది. దీనికోసం దేశంలోని 342 జిల్లాల్లోని 11,157 మంది మొబైల్ వినియోగదారులపై ఆన్‌లైన్ విధానం ద్వారా లోకల్ సర్కిల్స్ అనే ఆన్‌లైన్ సంస్థ ఈ సర్వే నిర్వహించింది. జనవరి 5 నుంచి ఫిబ్రవరి 5 వరకు ఈ సర్వే నిర్వహించారు. ఇందులో 56వేల స్పందనలను తీసుకున్నారు. వీటన్నింటినీ విశ్లేషించిన అనంతరం ఆ సర్వే వివరాలను వెల్లడించారు. దీని ప్రకారం 15,040 మందిలో 92 శాతం మంది వినియోగదారులు రోజులో కనీసం ఒక్క సారైనా స్పామ్ కాల్స్ రిసీవ్ చేసుకుంటున్నారు. 11,157 మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లలో 66 శాతం మంది ఒక రోజులో సరాసరిగా మూడు కంటే ఎక్కువ అవాంఛిత కాల్స్ పొందుతున్నారు. 16 శాతం మందికి 6 నుంచి 10 స్పామ్ కాల్స్ వస్తున్నాయి. 5 శాతం మంది అయితే 10 కంటే ఎక్కువ అవాంఛిత కాల్స్‌ను రిసీవ్ చేసుకుంటున్నారు. ఫైనాన్షియల్ సర్వీసులు, రియల్ ఎస్టేట్ సెక్టార్ల నుంచి అవాంఛిత కాల్స్‌ను రిసీవ్ చేసుకుంటున్నామని 78 శాతం మంది సమాధానం చెప్పారు. వీటిలో సగం కాల్స్ కంపెనీ నంబర్ల నుంచి కాకుండా వ్యక్తిగత నంబర్ల నుంచే వస్తున్నాయని తెలిపారు. 29 శాతం కాల్స్ కంపెనీలకు సంబంధించిన మొబైల్ నంబర్స్ నుంచి వస్తున్నాయి. 14 శాతం కాల్స్ మాత్రమే ల్యాండ్‌లైన్ నంబర్ల నుంచి వస్తున్నాయి.




టెక్ న్యూస్

## ఫొటో క్వాలిటీ ఫీచర్ ప్రవేశపెట్టిన వాట్సాప్

వాట్సాప్ యూజర్లు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఫొటో క్వాలిటీ ఫీచర్‌ను సెట్టింగ్స్ మార్చడం ద్వారా యూజర్లు ఫొటో క్వాలిటీ ఫీచర్‌ను పొందవచ్చు. కొన్ని వారాల్లో ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. వెబ్ యూజర్లకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వాట్సాప్ కసరత్తు చేస్తోంది. ఇక క్వాలిటీ ఫొటోలను ఆండ్రాయిడ్ ఫోన్లలో ఎలా పంపాలంటే వాట్సాప్ యాప్‌ను ఓపెన్ చేసి, సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి. స్టోరేజ్, డేటాపై ట్యాప్ చేసి కింద ఇచ్చే ఆప్షన్స్ నుంచి మీడియా అప్‌లోడ్ క్వాలిటీని ట్యాప్ చేయాలి. ఇక్కడ ఆటో, బెస్ట్ క్వాలిటీ, డేటా సేవర్ (డేటా సేవ్ చేసేందుకు కంప్రెస్డ్ ఫొటో పంపేందుకు) ఆప్షన్స్ నుంచి ఏదో ఒకటి ఎంచుకోవాలి. అయితే సెట్టింగ్స్‌లో మార్పుల ద్వారా మీరు మీ ఫొటో అప్‌లోడ్ ప్రాధాన్యతను మార్చుకోవచ్చు.

## గాడ్జెట్స్



**వివో ఎక్స్ 90 సిరీస్ :** ఎక్స్ 90, ఎక్స్ 90 ప్రో, ఎక్స్ 90 ప్రోం పేరుతో మూడు వేరియంట్లలో ఈ ఫోన్‌ను తీసుకొస్తుంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 2 , మీడియాటెక్ డైమెన్సిటీ 9200 ప్రాసెసర్లను ఉపయోగిస్తున్నారు.



**టెక్నో ఫాంటమ్ ఎక్స్2 :** జనవరి 2న ఈ ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేయనున్నారు. 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో 6.8 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే ఇస్తున్నారు. మీడియాటెక్ డైమెన్సిటీ 9000 ప్రాసెసర్ ఉపయోగించారు. 45 వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,160 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది.

**వన్‌ప్లస్ 11 :** ప్రపంచవ్యాప్తంగా వన్‌ప్లస్ 11 ఫోన్‌ను జనవరి 4న విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 7న భారత మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్‌ను ఉపయోగించారు.



**రియల్‌మీ జీటీ** నియో 5 రెండు వేరియంట్లలో రియల్‌మీ జీటీ నియో 5 ఫోన్‌ను విడుదలకానుంది. రియల్‌మీ జీటీ నియో 5, జీటీ నియో 5 ప్రో. ఈ ఫోన్లో స్నాప్‌డ్రాగన్ 8ం జెన్ 1 ప్రాసెసర్ ఉపయోగించారు. రియల్‌మీ జీటీ నియో 5 మోడల్‌లో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ. 150 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.





**రియల్‌మీ 10 సిరీస్ :** ఈ ఫోన్‌లో మీడియాటెక్ హీలియో జీ99 ప్రాసెసర్‌ను ఉపయోగించారు. మిడ్-రేంజ్ సెగ్మెంట్‌లో విడుదల చేయనున్నారు. 4 జీబీ/64 జీబీ, 128 జీబీ, 8 జీబీ / 256 జీబీ వేరియంట్లలో లభించనుంది.



**శాంసంగ్ గెలాక్సీ ఎస్23 సిరీస్ :** శాంసంగ్ కంపెనీ ఎస్ సిరీస్‌లో కొత్త ఫ్లాగ్‌షిప్ ఫోన్‌ను మూడు వేరియంట్లలో తీసుకొస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23, ఎస్23 ప్లస్, ఎస్23 అల్ట్రా. ఫిబ్రవరి ఒకటో తేదీన ఈ ఫోన్ భారత మార్కెట్లోకి విడుదలకానుంది. ఈ ఫోన్లలో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్ ఉపయోగించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



"మర్చిపోలేని ఒక్క హిట్ ఇవ్వన్నా" అని ఓ అభిమాని అడగ్గా.. దానికి స్పందించిన విజయ్ "హిట్ ఒక్కటే పెండింగ్ రా.. త్వరలో కొట్టేద్దాం" అని అన్నాడు. ఇక ఈ వీడియోను విజయ్ ఫ్యాన్స్ షేర్ చేస్తూ 'ఖుషి' సినిమాతో కచ్చితంగా సూపర్ హిట్ వస్తుందని కామెంట్స్ పెడుతున్నారు.



**29**

మహేష్ 29వ సినిమా ఆయన పుట్టిన రోజైన ఆగస్టు 9న లాంఛనంగా ప్రారంభం కానున్నట్లు సినీవర్గాల సమాచారం.



### ఇకపై భిన్నమైన పాత్రల్లో నటిస్తా..

వైవిధ్యమైన పాత్రల్లో మెప్పించే నాయికలే ఎక్కువకాలం ప్రేక్షకుల అభిమానం, అవకాశాలు పొందుతారని, తానూ అలాంటి ప్రయత్నమే చేస్తున్నానంటోంది రాశీ ఖన్నా. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఇప్పటిదాకా నన్ను బబ్లీ క్యారెక్టర్స్‌లో చూసేందుకు ప్రేక్షకులు ఇష్టపడ్డారు. నాకూ అలాంటి అవకాశాలే వచ్చాయి. నటిగా వైవిధ్యం చూపించాలంటే వీటికి భిన్నమైన పాత్రలు చేయాలి. వెబ్ సిరీస్‌ల ద్వారా అలాంటి క్యారెక్టర్స్‌లో నటించే వీలు దొరుకుతుంది. నా దృష్టిలో నటించేందుకు ఓటీటీ, సినిమా అనే బేధం లేదు. పాత్రను బట్టి ఆ స్వభావాన్ని తెరపై ప్రదర్శిస్తా. ఇకపై ఇంటెన్స్ క్యారెక్టర్స్‌లో నన్ను తెరపై చూస్తారు' అని చెప్పింది. ప్రస్తుతం రాశీ ఖన్నా బాలీవుడ్‌లో 'యోధ' అనే చిత్రంలో నటిస్తుంది. ఇందులో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నారు.



### శ్రీరామనవమికి 'ఆదిపురుష్' రెండో టీజర్‌ను విడుదల

ప్రస్తుతం ఆదిపురుష్ బృందం మెరుగైన వీఎఫ్ఎక్స్ కోసం కష్టపడుతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా నుండి మరో టీజర్ రాబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీరామనవమి సందర్భంగా రెండో టీజర్‌ను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తుందట. ఈ సారి ఎలాంటి వివాదాలకు చోటువ్వకుండా అందరినీ ఆకట్టుకునే విధంగా టీజర్‌ను కట్ చేసేలా ప్రయత్నాలు చేస్తున్నారట. ఇందులో నిజమెంతుందో తెలియాలంటే మేకర్స్ నుండి అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే. ఈ సినిమాలో ప్రభాస్‌కు జోడీగా హీరోయిన్‌గా కృతిసనన్ నటిస్తోంది.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



### ఆర్సీబీ మహిళల జట్టు మెంటార్‌గా సానియా మీర్జా

క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్ త్వరలోనే ఆరంభం కానుంది. ఈ లీగ్‌లో భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ప్రత్యేక పాత్ర పోషించనున్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కు ఆమె మెంటార్‌గా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ఆర్సీబీ ట్విట్టర్ ద్వారా ప్రకటించింది. 'ఆర్సీబీ మహిళా జట్టు మెంటార్‌గా సానియా మీర్జాను స్వాగతించడం మాకు సంతోషంగా, గౌరవంగా ఉంది' అంటూ ట్వీట్ చేసింది.

**నేటి మ్యాచ్‌లు**

ఇండియా x ఆస్ట్రేలియా
టెస్ట్ మ్యాచ్ (ఉ.9.30 నుంచి)

# నేడు ఆసీస్‌తో రెండో టెస్టు భారత్‌ను ఊరిస్తున్న రికార్డులు




నాలుగు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో 1-0 ఆధిక్యంలో కొనసాగుతున్న భారత్ రెండో టెస్టులోనూ విజయం సాధించి ముందడుగు వేయాలని ఆశిస్తోంది. ఇప్పటికే టెస్టుల్లోనూ అగ్రస్థానానికి చేరువగా వచ్చిన భారత్ తొలి స్థానం దక్కించుకోవాంటే ఈ విజయం చాలా కీలకం. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచులో పలు రికార్డులను సొంతం చేసుకొనేందుకు అవకాశం ఉంది. జడేజా కేవలం ఒక్క వికెట్ తీస్తే టెస్టుల్లో 2500 పరుగులు, 250 వికెట్లు తీసిన రెండో వేగవంతమైన భారత ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. అక్షర్ మరో రెండు వికెట్లు తీస్తే తక్కువ టెస్టుల్లోనే 50 వికెట్ల మార్క్‌ను తాకిన రెండో భారత బౌలర్‌గా అవతరిస్తాడు. అశ్విన్ కేవలం 9 టెస్టుల్లోనే ఈ మార్క్‌ను అందుకొన్నాడు. రవిచంద్రన్ అశ్విన్ కూడా మూడు వికెట్లు తీస్తే తన ఖాతాలోనూ ఓ రికార్డు వచ్చి చేరుతుంది. ఆస్ట్రేలియాపై వంద వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. కుంబ్లే మాత్రమే ఆసీస్‌పై 100 వికెట్లు పడగొట్టాడు. మరోసారి 5 వికెట్ల ప్రదర్శన చేస్తే అనిల్ కుంబ్లే రికార్డును బద్దలు కొట్టే అవకాశం అశ్విన్‌కు ఉంది. స్వదేశంలో 25 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శనతో సమానంగా ఉన్నారు. ఛతేశ్వర్ పుజారా వందో టెస్టు ఆడుతున్న 13వ భారతీయ క్రికెటర్‌గా మారతాడు. ఇప్పుడున్న జట్టు సభ్యుల్లో విరాట్ కోహ్లీ మాత్రమే వంద టెస్టులు ఆడిన ఆటగాడు కావడం విశేషం. ఇక మరో వంద పరుగులు చేస్తే ఆసీస్‌పై 2వేల పరుగులు చేసిన బ్యాటర్‌గానూ పుజారా రికార్డు సృష్టిస్తాడు. ఇలా సాధించిన నాలుగో భారతీయ ఆటగాడిగా ఘనత అందుకొంటాడు.



# ముదిరాజ్ సోదరుల పుట్టిల్లు టిడిపి

**- నారా లోకేష్**

ముదిరాజ్ సోదరులకు టిడిపి పుట్టినిల్లు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం తిమ్మనాయుడుగుంట లో ముదిరాజ్ కులస్తులతో లోకేష్ భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై సానుకూలంగా స్పందించిన లోకేష్ టిడిపి అధికారంలోకి రాగానే అన్నింటిని పరిష్కరించగలమని హామీ ఇద్చారు. ముదిరాజ్ కులస్తులను జగన్ రెడ్డి కనీసం మనుషుల్లాగా చూడటంలేదని ఆ సామాజికవర్గ ప్రతినిధులు లోకేష్‌కు చెప్పారు. తమను బీసీ డి నుంచి బీసీ ఏ కిమార్చాలని శాసనమండలి లో అవకాశం కల్పించాలని. ముదిరాజ్ భవన్ కోసం 5 ఎకరాల స్థలం కేటాయించాలని, పిల్లల చదువులకు ఆర్థిక సహాయం అందించాలని స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇవ్వాలని వారు కోరారు.

లోకేష్ స్పందిస్తూ అన్నివిధాల ఆదుకుంటామని చెప్పారు. స్థానిక సంస్థలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌లు కల్పించటం తో పాటు సబ్ ప్లాన్ నిధులను కేటాయించింది టిడిపియే నన్నారు.

ఆదరణ పథకంలో భాగంగా కొనుగోలు చేసిన పనిముట్లను జగన్ రెడ్డి ఇప్పటివరకు పంపిణీ చేయలేదని. వాటికి వైసీపీ రంగులు వేసుకుని అయినా బీసీ లకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి బీసీ రిజర్వేషన్ లు తగ్గించినందువల్ల స్థానిక సంస్థలలో 16 వేల మంది పదవులు కోల్పోయారన్నారు. బీసీలలో కొన్ని కులాల కోరిక మేరకు సత్యపాల్ కమిటీ వేస్తే, జగన్ ప్రభుత్వం ఆ నివేదికను బయటపెట్టకుండా నిలిపివేసిందని చెప్పారు.

**సాధికార సమితి ఏర్పాటు**

బీసీలలో అన్ని ఉపకులాలకు న్యాయం జరిగేలా టిడిపిలో బీసీ సాధికార సమితి ఏర్పాటు చేసినట్టు లోకేష్ వెల్లడించారు. టిడిపి హయాంలోనే బీసీ భవనాలు నిర్మాణం జరిగాయన్నారు. కొన్ని భవనాల నిర్మాణానికి డబ్బులు కేటాయించి నప్పటికి, జగన్ ప్రభుత్వం నిలిపివేసిందని చెప్పారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముదిరాజ్ భవన్, కమ్యునిటీ హాల్స్ నిర్మాణం చేపట్టగలమని తెలిపారు. శాసనసభ, శాసనమండలిలో ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. నిధులు వుండే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా స్వయం ఉపాధికి రుణాలు ఇస్తామని తెలిపారు.

## ఆదివాసీలకు తక్షణమే పోడు భూములపై హక్కు పత్రాలివ్వాలి

**- టిటిడిపి అధ్యక్షుడు కాసాని డిమాండ్ -**



పోడు భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీలు చేపట్టిన ఉద్యమానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ అంశంలో అనవసర జాప్యం జరుగకుండా ఆదివాసీలకు తక్షణమే న్యాయం చేయాల్సిన భాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. గురువారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా
రాష్ట్రంలో పోడు సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అటవీ సంరక్షణ నియమాలు - 2022ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలనే డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ భేటీ సందర్భంగా కమిటీ సభ్యులు పోడు భూములకు సంబంధించి ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. అనాదిగా అడవులను నమ్ముకొని జీవిస్తున్న అర్హులైన ఆదివాసీలకు పోడు భూములపై హక్కు పత్రాలను తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల కు ఇచ్చిన హామీలను వెంటనే ఆచరణలోకి తేవాలన్నారు. పోడు భూములకు సంబంధించి ప్రభుత్వం చెబుతున్న దానికి భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. తిరస్కరించిన దరఖాస్తులను పున: పరిశీలించి పోడు భూముల సాగుదారులందరికి ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనవసరంగా జాప్యం చేయడం భావ్యం కాదని. ప్రభుత్వం తక్షణమే సానుకూలంగా స్పందించకపోతే ఆదివాసీలకు తెలుగుదేశం పూర్తి మద్దతుగా ఉండి పోడు భూముల సాధనకై వారు చేపట్టే ఉద్యమాలలో భాగస్వామ్యం అవుతానని కమిటీ సభ్యులకు కాసాని జ్ఞానేశ్వర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు వేముల వెంకట్రామయ్య, కెచ్చెల రంగయ్య, ఏఐకెయంయస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలి వెంకన్న, ఎఐకెయంకెఎస్ నాయకులు ప్రసాదన్న, మాజీ సభ్యులు, ఏపీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అజ్మీరా రాజూనాయక్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొ. తిరునగరి జ్యోత్స్న, టీడీపీ రాష్ట్ర నాయకులు అట్లూరి సుబ్బారావు, టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, నాయకులు షేక్ ఆరిఫ్, యూనాల అనంత్రెడ్డి, పోలంపల్లి అశోక్, మెట్టుకాని శ్రీనివాస్, కసిరెడ్డి శేఖర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో చంద్రబాబు ముచ్చట్లు

### ముఖ్యగమనిక


తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో టిడిపి లో చేరిన బి ఆర్ ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా ప్రతినిధి సుదేష్. కార్యక్రమంలో శేర్లింగంపల్లి టిడిపి నాయకులు కట్ట వెంకటేష్ గౌడ్, రాము, పాల్గొన్నారు.

# టిడిపి కుటుంబ సాధికార సారధుల్లో 50 శాతం మహిళలకే

రాష్ట్రం లో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు టీడీపీ ఒక కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రజలకు మరింత అండగా నిలబడేందుకు, ప్రజాసమస్యలపై తక్షణమే స్పందించేందకు తెలుగుదేశం పార్టీ ఆధర్వర్యంలో కుటుంబ సాధికార సారధి నియమకం చేపట్టింది. రాష్ట్రంలో ఇక ప్రతి 30 కుటుంబాలకు ఒక కుటుంబ సాధికార సారధి ఉంటారు. వీరు తెలుగుదేశం పార్టీ విధానపరమైన నిర్ణయాలను వారి పరిధిలోని కుటుంబాలకు తెలియజేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ అంశాల గురించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నారు.
నియోజకవర్గానికి 2,500 నుండి 3,000 మంది సాధికార సారథులు ఉంటారు. ఈ నియమాకాల్లో 50 శాతం మహిళలకు అవకాశం కల్పిస్తారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని డిజిటల్ రూపంలో డేటాను సేకరిస్తారు. అంతే కాకుండా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ దృష్టికి తీసుకు వెళ్తారు. క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలు తెలుసు కోవడం ద్వారా సూక్ష్మ స్థాయి మ్యానిఫెస్టో రూపకల్పనకు ప్రణాళికలు రూపొందిస్తారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కుటుంబ సాధిత సారధి వారి పరిధిలోని కుటుంబాల ప్రగతికి అవసరమైన చర్యలు తీసుకునేలా పని చేస్తారు. బూత్ లెవల్ లో ప్రతి ఇంటికి ఈ సారధులు వారధులుగా పని చేస్తారు. పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్‌చార్జ్‌లు అందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తారు. అవసరమైన చోట్ల నియామకాలు చేపట్టి బాధ్యతలు అప్పగిస్తారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుంది. పార్టీ కి ప్రజలకు మధ్య



మరింత అనుసంధానం కోసం ఈ విభాగం పని చేస్తుంది. ఇప్పటికే పార్టీ స్ట్రక్చర్ లో ప్రతి 25 వేల ఓట్లకు ఒక క్లస్టర్ ఇన్‌చార్జ్‌ని, 5 వైలకు ఓట్లకు ఒక యునిట్ ఇన్‌చార్జ్‌ని, 1000 ఓట్లకు బూత్ ఇన్‌చార్జ్‌ని నియమించడం జరిగింది. ఇక నుంచి ప్రతి 30 కుటుంబాలకు ఓ కుటుంబ సాధికార సారథి ని టీడీపీ నియమిస్తుంది.